


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 19 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 85

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ నవమి రా.11.25, అశ్వని ఉ.7.17 వర్జ్యం తె.3.31 నుండి 5.03 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి మ.11.33 నుంచి 1.17 వరకు

## టీడీపీ-జనసేన

# అన్‌స్టాపబుల్

### పేదల ప్రభుత్వం కాదిది..పేదల రక్తం తాగే ప్రభుత్వం

● ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ ● జగన్ ఒక రాజకీయ వ్యాపారి ● వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు ● గుడివాడలో వైసీపీ గంజాయి మొక్కలను ఏరేస్తాం ● అది భూ రక్షణ చట్టం కాదు..భూ భక్షణ చట్టం ● పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు ● సీఎం తన సొంత చెల్లితో పాటు సీబీఐపైనా కేసులు పెట్టించారు ● కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు





7లో

## అయోధ్య రామమందిరంపై

# ప్రత్యేక పోస్టల్ స్టాంప్

### విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

*శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంపును ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరిమాతపై మొత్తం 6 స్టాంప్‌లను విడుదల చేశారు.*



వివరాలు-2లో

## 24న హైకోర్టులో విచారణ

● ఎమ్మెల్సీ అర్హత పిటిషన్‌లపై కొనసాగుతున్న వివాదం
● తీర్పు వచ్చేదాకా వేచి చూసే ధోరణి ● కీలకంగా మారిన గవర్నర్ నిర్ణయం

## నష్టాల్లోనే ముగిసిన మార్కెట్లు



5లో

● మన మార్కెట్లపై అంత ర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు ● 313 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 109 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## కాంగ్రెస్ సర్కార్ కక్కుర్తి



3లో

● అప్పుడు తూలనాడారు ● ఇప్పుడు చెట్టాపట్టాల్ ● బీజేపీ ఆదేశాల మేరకే తెలంగాణ కాంగ్రెస్ పని చేస్తోంది ● పాలక పక్షంపై మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్

## అక్క చెల్లెమ్మలకు

# ఆస్తి ఇవ్వగలిగాం

● 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ● దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు ● 4.07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ. 46.9 కోట్లు విడుదల నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ ● ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

*రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈ దఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమం జరుగుతుంది. గతంలో సుమారు ఐదు లక్షలకు పైబడి అక్క చెల్లెమ్మలకు రూ.50 కోట్ల పైబడి ఇచ్చాం. రూ.35వేల రుణాలను పావలా వడ్డీకే ఇస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చాం.*



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 4 కోట్ల మంది ప్రజలకు

# డిజిటల్ హెల్త్ కార్డులు

● దావోస్‌లో హెల్త్ కేర్ డిజిటలీకరణ అంశంపై మాట్లాడిన రేవంత్ ● డిజిటల్ హెల్త్ కార్డుల డేటా భద్రత, గోప్యతను కాపాడుతామని హామీ ● ప్రజలందరికీ ఉత్తమ వైద్యసేవలు అందించాలనేదే నా లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి




3లో

*ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజలందరికీ ఉత్తమ వైద్యసేవలు అందించాలనేదే నా లక్ష్యంమన్న ఆయన, డిజిటల్ ఆరోగ్య కార్డుల డేటా భద్రత, ప్రైవసీని కాపాడుతామని హామీ ఇచ్చారు.*

## అంతా ఇంతే!




ఈ గొడవంతా ఆస్తికోసమే కదా

# ఉపాధి రంగానికి ఊతం

● వైమానిక రంగంలో ఎన్నో అవకాశాలు ● కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ● వింగ్స్ ఇండియా-2024 వైమానిక ప్రదర్శన కార్యక్రమంలో కేంద్రమంత్రి ● బేగంపేట విమానాశ్రయంలో నిర్వహణ ● కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో



2లో

## అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దుపై

# వచ్చే నెలలో విచారణ



2లో

● పిటిషన్‌ను ఫిబ్రవరిలో విచారిస్తామన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ● గత ఏడాది మే 31న అవినాశ్‌కు బెయిల్ మంజూరు చేసిన టీఎస్ హైకోర్టు ● హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వైఎస్ సునీత

## 22న అద్భుత ఘట్టం

# ఆవిష్కృతం



2లో

● విజయవాడ పటమట సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన పురందేశ్వరి ● ఎన్టీఆర్ అంటే ఒక ప్రభంజనం అని వ్యాఖ్య ● అయోధ్య విగ్రహ ప్రతిష్ఠ రోజున ఏపీలో సెలవు ఇవ్వాలని సూచన



# టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరికలు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టీడీపీలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం రైల్వేకోడూరు వైసీపీ నేత ముక్కా రూపానందరెడ్డి, చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దెబాబురావు, శ్రీకాకుళంనకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికి చెందిన పీ.వీ.పవన్ కుమార్ రెడ్డి, మడకశిరకు చెందిన యం.వీ రమేష్ రెడ్డి, తదితరులు టీడీపీ తీర్థం పుచుకున్నారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దానికి ముందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో నేతలతో కలిసి విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్ళారు. రక్త దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు, ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, రామ్మోహన్ నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎం.ఏ.షరీఫ్, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పార్టీ నేతలు గుండారపు లక్ష్మీదేవి కళావెంకట్రావు, బత్యాల చెంగల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిరంపై ప్రత్యేక పోస్టల్ స్టాంప్

## విడుదల చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంపును ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరిమాతపై మొత్తం 6 స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ఆకృతి, మందిరం ఆవరణలోని కళాఖండాలు, సూర్యభగవానుడు, సరయూ నది ప్రతిబింబించేలా ఆ స్టాంప్‌లను డిజైన్ చేశారు. మంగళ్ భవన్ అమంగళ్ హరి అనే కవిత్వాన్ని కూడా ముద్రించారు. వీటితోపాటు శ్రీరాముడిపై ప్రపంచవ్యాప్తంగా అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కాంబోడియా దేశాలు సహా ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శ్రీరాముడిపై స్మారక స్టాంప్‌లను విడుదల చేశాయి.

ఆ దేశాలు విడుదల చేసిన స్టాంపులతో రూపొందించిన 48 పేజీల పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. . అయోధ్య ఆలయ ఆకృతి, మందిరం ఆవరణలోని కళాఖండాలు, సూర్యభగవానుడు, సరయూ నది ప్రతిబింబించేలా వీటిని డిజైన్ చేశారు. మంగళ్ భవన్ అమంగళ్ హరి అనే కవిత్వాన్ని కూడా ముద్రించారు.



**అయోధ్య వాతావరణం కోసం ప్రత్యేక పేజీ..**
రామమందిరం ప్రారంభం నేపథ్యంలో దేశవిదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేందుకు వీలుగా భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రత్యేక పేజీని ప్రారంభించింది.

# అక్క చెల్లెమ్మలకు ఆస్తి ఇవ్వగలిగాం

- 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు
- దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు
- 4.07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్
- ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 12.77 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు పావలావడ్డీ రుణాలు ఇప్పించామని, ఈ దఫాలో 4.07 లక్షల మందికి వడ్డీ రీయంబర్స్ కింద రూ.46.9 కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈకార్యక్రమం జరుగుతుంది. గతంలో సుమారు ఐదు లక్షలకు పైబడి అక్క చెల్లెమ్మలకు రూ.50 కోట్ల పైబడి ఇచ్చాం. రూ.35వేల రుణాలను పావలా వడ్డీకే ఇస్తున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా జరగని విధంగా 31,19,000 ఇళ్ల స్థలాలు అక్క చెల్లెమ్మలకు ఇచ్చాం. అందులో ఇప్పటికే 22లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఒక్కో ఇంటికి 2.7 లక్షలు ఖర్చు అవుతుంది. మౌలిక సదుపాయాలకు మరో రూ.1 లక్ష ఖర్చు అవుతోంది. ఇళ్ల నిర్మాణంకోసం ఉచితంగా ఇసుక ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. సిమెంటు, స్టీల్, మెటల్ ఫ్రేంలు తదితర ఇంటి సామగ్రి మీద కనీసంగా రూ.40వేలు మంచి జరిగేలా చూస్తున్నాం. ఒక్కో ఇంటి స్థలం విలువ జిల్లాను బట్టి, ప్రాంతాన్ని బట్టి రూ.2.5లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ ఉంది. అన్ని కలుపుకుంటే దాదాపు ప్రతి అక్క చెల్లెమ్మకు రూ.5 -20 లక్షల వరకూ ఒక ఆస్తిని అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. ఈ అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. కేవలం పావలా వడ్డీకే రూ.35వేల చొప్పున రుణాలు ఇప్పిస్తున్నాం. ఈ మంచి కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని సీఎం జగన్ తెలిపారు.

'రాష్ట్రంలో పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం కావాలన్న తపనతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల పైచిలుకు ఇంటి స్థలాలను ఉచితంగా అందించడమే గాకుండా ఇంటి నిర్మాణానికి ఒక్కో ఇంటికి 2.70 లక్షలు మేర లబ్ధి చేకూరుస్తూ, ఆపై మరో లక్షకు పైగానే ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు చేస్తూ యూనిట్ కు రూ.1.80 లక్షలు చొప్పున లబ్ధిదారులకు అందిస్తూ ఉచిత ఇసుక ఇవ్వటం ద్వారా రూ.15వేలు, సిమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించటంతో ఇంకో రూ. 40వేల మేర లబ్ధి చేకూరుస్తూ మరోవైపు పావలా వడ్డీకే రూ. 35వేలు చొప్పున బ్యాంకు రుణం మనందరి ప్రభుత్వంలో అదుతోంది' అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో ఇళ్ల స్థలాల పంపిణీ, ఇళ్ల మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. 22 లక్షల ఇళ్ళ నిర్మాణంలో ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించగా మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.



సొంతింటి కల సాకారం : రాష్ట్రంలో ఇళ్లు లేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారి సొంతింటి కలను సీఎం జగన్ సాకారం చేస్తున్నారు. నవరత్నాలుపేదలం దరికీ ఇళ్లు పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతోపాటు ఇళ్లను మంజూరు చేశారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీని కూడా రీయింబర్స్‌మెంట్ చేయనున్నారు. తొలి విడత లబ్ధిదారులకు వడ్డీని రీయింబర్స్‌మెంట్ చేశారు. సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మల పేరిట పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు చొప్పున ఇవ్వడమే కాకుండా, ఉచితంగా ఇసుక సరఫరా ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇతర నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే అందించడంతో మరో రూ.40 వేల మేర లబ్ధి కల్పిస్తున్నారు. పావలా వడ్డీకే రూ.35వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నారు. ఇలా మొత్తంగా ఒక్కో లబ్ధిదారుకు రూ.ఐ2.70 లక్షలు చొప్పున లబ్ధి చేకూరుస్తున్నారు. దీనికి అదనంగా మరో రూ.లక్షకు పైగా ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించింది. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బ్యాంకులు 9 నుంచి 11 శాతం వడ్డీఐతో రుణాలు ఇస్తున్నాయి. అయినా అక్కచెల్లెఐమ్మఐలపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. తొలి దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఇలా సంవత్సరంలో రెండు పర్యాయాలు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ షర్మిలారెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.ఎండీ. దీవాన్ మైదిన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ లక్ష్మీషా, సెర్ప్ సీఈఓ ఏ ఎండి ఇంతియాజ్, మెప్మా ఎండీ వి విజయలక్ష్మి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్య సృష్టికర్త దివంగత ఎన్టీఆర్



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగునాట సంక్షేమ రాజ్యానికి మొట్టమొదట శ్రీకారం చుట్టిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ మరణించి 28 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అని నినదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే కాదు.. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. రైతులకు రూ.50కే హార్స్ పవర్ విద్యుత్ ఇవ్వడంతో పాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో కొలువయ్యారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. నేడు జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలు దోపిడీకి, వంచనకు గురవుతున్నాయి. రాక్షస పాలనకు చరమగీతం పాటి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతిఒక్కరం కంకణబద్ధులవుదాం. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి తగిన బుద్ధిచెబుదామని పిలుపునిచ్చారు.

# వైసీపీ కోవర్టుగా కేశినేని నాని : బుద్ధా



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ ఎంపీ కేశినేని నానిపై తెలుగుదేశం పార్టీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టీడీపీ నుంచి ఎంపీగా గెలిచి వైసీపీ కోవర్టుగా పనిచేశాడని సంచలన ఆరోపణలు చేశారు. 2017లో టీడీపీలో చేరేందుకు దేవినేని అవినాష్ ప్రయత్నించారని బుద్దా వెంకన్న తెలిపారు. టీడీపీలో చేరొద్దని కేశినేని నాని చెప్పారని తర్వాత తమకు తెలిసిందని తెలిపారు. అప్పటినుంచి వైసీపీ కోవర్టుగా కేశినేని నాని పనిచేస్తున్నారని బుద్దా వెంకన్న విమర్శించారు. కేశినేని నానిపై బుద్దా వెంకన్న అవినీతి ఆరోపణలు చేశారు. కేశినేని నాని పచ్చి మోసగాడని తీవ్ర విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీలో అవినీతికి పాల్పడింది ఎవరో తెలియ జేయాలని, పేరు చెప్పే ధైర్యం లేకుంటే మాట్లాడొద్దని సూచించారు. కేశినేని ఓ పార్టీలో స్థిరంగా ఉండరని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి చిరంజీవి బయటకు గెంటేశారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మెడ పట్టుకుని బయటకు గెంటేశారని వివరించారు. వైసీపీలో చేరిన తర్వాత జగన్ తన్ని తరిమేయడం ఖాయం అని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కేశినేని నాని ఓడిపోతారని బుద్దా వెంకన్న అన్నారు.

# 22న అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ నెల 22వ తేదీన ఒక అద్భుతమైన ఘట్టం అయోధ్యలో ఆవిష్కృతం అవుతుందని, రామమందిరం ప్రారంభంతో భారతీయుల దశాబ్దాల కల నెరవేరబోతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 22న బాలరామని విగ్రహ ప్రతిష్ట నిర్వహించ బోతున్నారని అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో 21వ తేదీ వరకు మాత్రమే సెలవు ప్రకటించారని, 22న దేశం మొత్తం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా ఆ రోజు సెలవు ప్రకటించలేదని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ వల్ల 21 వరకు సెలవు ఇవ్వడాన్ని బీజేపీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని పురందేశ్వరి అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రధాని మోడీ చేయూత ఇచ్చారన్నారు. 22న బాలరాముని ప్రతిష్ట కార్యక్రమం వీక్షించేందుకు దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 21వరకు మాత్రమే జగన్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడం వెనక ప్రభుత్వం దురుద్దేశం ఉందన్నారు. 22న కూడా సెలవు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఆరోజు సెలవు ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికే ప్రైవేటు విద్యా సంస్థలు సెలవులు ప్రకటించాయని, అయోధ్య ఘట్టం అందరూ తిలకించేలా ఏపీ ప్రభుత్వం కూడా 22న సెలవు ప్రకటించాలని పురందేశ్వరి సూచించారు.

# 22న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే సెలవు




న్యూఢిల్లీ : అయోధ్యలో అద్భుతంగా నిర్మించిన రామాలయంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు జనవరి 22 వ తేదీన హాఫ్ డే సెలవును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర సంస్థలు, కేంద్ర పారిశ్రామిక సంస్థల్లోని ఉద్యోగులకు జనవరి 22వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటల వరకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు. ఇదిలా ఉంటే.. అయోధ్య ధామ్లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శ్రీరామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యూపీతో సహా పలు రాష్ట్రాలు పాఠశాలలకు జనవరి 22న సెలవు ప్రకటించాయి.

# కార్మికులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలి

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి వినతి పత్రం అందించిన ఐఎఫ్ టీయూ నాయకులు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల నష్టపోనున్న ఆటో, మోటారు కార్మికులకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యూ నాయకులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి వినతి పత్రం అందించారు. ఏపీ లో టీ డీ పీ అధికారం చేపడితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారని, దీని వల్ల ఆటో, మోటారు రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, ఆర్థికంగా ఆదుకోవాలనీ, ఆటో, మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఇఫ్టూ అనుబంధ ఆటో మోటార్ ఫెడరేషన్ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి వినతి పత్రం అందించారు. ఉండవల్లిలోని ఆయన గృహం లో కలిసిన ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ మహిళలకి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయడం మంచిదేనని, దీంతో పాటు మరిన్ని పథకాలు అమలు చేయాలని, ఇదే సందర్భంలో నష్టపోయే వర్గాలకి ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత కూడా ఉందని కోరారు. ఇఫ్టూ ప్రతినిధులతో లోకేష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల అవేదన న్యాయమైనదే అని కర్ణాటక, తెలంగాణా అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఆటో మోటారు కార్మికులకు ఏ విధంగా ఆదుకోవాలో పరిశీలన చేస్తున్నామన్నారు. తప్పని సరిగా అందరి సూచనలు తీసుకుని ఆటో కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. లోకేష్ ని కలసిన ఇఫ్టూ బృందంలో ఇఫ్టూ రాష్ట్ర ఆటో, మోటారు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోలారి, యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ముని శంకర్, ప్రధాన కార్యదర్శి ఏ రవిచంద్ర, ఆటో యూనియన్ నాయకులు సిహెచ్ పెద్దిరాజు, డి శ్రీధర్ బాబు, పఠాన్ రఫీ, ఎ రవిచంద్ర తదితరులు ఉన్నారు.



# జగన్‌ను ఓడించే వరకు నిద్రపోం



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : దళితులంటే సీఎం జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని రాజమహేంద్రవరంలోని నివాసంలో దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదేళ్లుగా జైలులో పెట్టడం దుర్మార్గమని, ఇప్పటికైనా అతడి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. జగన్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఓడించే వరకు నిద్రపోయేది లేదని తేల్చి చెప్పారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు సరికాదన్నారు.

# వైఎస్ అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ రద్దుపై వచ్చే నెలలో విచారణ

- పిటిషన్‌ను ఫిబ్రవరిలో విచారిస్తామన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం
- గత ఏడాది మే 31న అవినాశ్‌కు బెయిల్ మంజూరు చేసిన టీఎస్ హైకోర్టు
- హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వైఎస్ సునీత



వైఎస్ వివేకా హత్య కేసులో కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ కు సంబంధించిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. ఫిబ్రవరిలో పిటిషన్ ను విచారిస్తామని తెలిపింది. గత ఏడాది మే 31న అవినాశ్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దీంతో, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను జూన్ 9న వివేకా కూతురు సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ క్రమంలో జూన్ 19వ తేదీన అవినాశ్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

ఈ పిటిషన్ పై గత ఏడాది జులై 18న, ఆ తర్వాత సెప్టెంబర్ 11న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ కేసును లోతుగా చూడాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. అయితే ఆ తర్వాత విచారణ జరగలేదు. ప్రతి నెల సుప్రీంకోర్టు కంప్యూటర్ జనరేటెడ్ లిస్ట్ లో కేసు విచారణ తేదీలు కనపడుతున్నప్పటికీ ఆ తర్వాత డిలీట్ అయిపోతున్నాయి.

తాజాగా, జనవరి 16, 17, 18 తేదీల్లో విచారణకు వచ్చే అవకాశం ఉందని కంప్యూటర్ జనరేటెడ్ లిస్ట్ లో సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ పేర్కొంది.

అయినప్పటికీ ఈ రోజు కూడా విచారణకు రాకపోవడంతో ఈ విషయాన్ని... వైఎస్ సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఎప్పుడు విచారిస్తారో తేదీలను వెల్లడించాలని కోరారు.

ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో పిటిషన్ ను విచారిస్తామని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం తెలిపింది. అయితే ఏ తేదీన విచారణ చేపడతారనేది మాత్రం ధర్మాసనం వెల్లడించలేదు. ఈ సాయంత్రానికి తేదీలు తెలిసే అవకాశం ఉంది.

# ఎపిఎండిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎపిఎండిసి) రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ఆవిష్కరించారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో గురువారం 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, గనులశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేదికి అందచేశారు. ఈ సందర్భంగా ఎపిఎండిసి నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలతో కూడిన క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్లు టి.నతానేయల్, ఆళ్ళ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం లోక్ సభ నుంచి పోటీ చేస్తానన్న మల్లు భట్టి భార్య
# తనకు మాత్రమే హక్కు ఉందన్న రేణుకా చౌదరి

- పార్లమెంట్ బరిలో నిలుస్తారనే ప్రచారం జరుగుతోంది
- ప్రజల నుంచి ప్రచారం జరుగుతోందని వ్యాఖ్య
- కొత్త వాళ్లు పోటీ చేస్తారనే మాటలు కథలేనని.. అవి నమ్మవద్దన్న రేణుకా చౌదరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఖమ్మం లోక్ సభ స్థానంపై కాంగ్రెస్ పార్టీలో పోటా పోటీ కనిపిస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని ఓ ఇంటర్వ్యూలో చెప్పగా.. తనకే హక్కు ఉందని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి కౌంటర్ ఇచ్చారు. మల్లు భట్టి సతీమణి నందిని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... తాను ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలుస్తానని ప్రచారం జరుగుతున్న మాట వాస్తవమేనని.. అది ప్రజల నుంచి వచ్చిన ప్రచారమని... దానిని ఎవరూ ఆపలేరన్నారు. ప్రజలు తనను ఖమ్మం ఎంపీ కావాలని కోరుకుంటున్నారని... పోటీ చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి స్పందించారు. ఖమ్మం లోక్ సభ నుంచి పోటీ చేసే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు. కొత్తగా వచ్చిన వాళ్లు చెప్పేవి అన్నీ కథలేనని.. అవేవీ నమ్మవద్దన్నారు. రేణుకా చౌదరి కోరుకున్నదంటే కాదనే శక్తి ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు.

# పెట్టుబడుల పరంపర

- పరిశ్రమల స్థాపనకు మరో దిగ్గజ కంపెనీ ఖరారు
- ముఖ్యమంత్రి బృందం చొరవ
- తెలంగాణలో సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్
- రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం
- సంస్థకు పూర్తి సహకారం అందిస్తామన్న సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: యూకేకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ హైదరాబాద్ లో తమ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఇప్పటివరకు దేశంలో తయారు చేయని పలు సర్జికల్ పరికరాలను ఇక్కడ తయారు చేస్తారు. రాబోయే రెండు మూడు ఏండ్లలో అందుకు అవసరమయ్యే రూ.231.5 కోట్ల పెట్టుబడులు పెడుతామని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఈ కంపెనీ భారతీయ మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేయనుంది. దావోస్ లో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎండీ గౌరీ శ్రీధర, డైరెక్టర్ అమర్ చీడిపోతు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో జనరల్ సర్జికల్ పరికరాలు, మైక్రో సర్జరీకి ఉపయోగించే అధునాతన పరికరాలను తయారు చేస్తారు. ఆర్థోపెడిక్, చర్మ, నేత్ర సంబంధిత సున్నితమైన సర్జరీలకు అవసరమయ్యే తయారు చేస్తుంది. రెండో దశలో రోబోటిక్ వైద్య పరికరాలను తయారీ చేసేలా యూనిట్ ను విస్తరిస్తారు. కంపెనీ యూకేలో నేషనల్ హెల్త్ సర్వీస్, అక్కడి మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ (ఆర్మీ) హాస్పిటళ్లకు, ప్రైవేట్ హాస్పిటళ్లకు తమ పరికరాలను సరఫరా చేస్తోం

# 24న హైకోర్టులో విచారణ

- ఎమ్మెల్సీ అర్హత పిటిషన్‌లపై కొనసాగుతున్న వివాదం
- తీర్పు వచ్చేదాకా వేచి చూసే ధోరణి
- కీలకంగా మారిన గవర్నర్ నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికపై కీలక నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టులో వివాదం తేలే వరకు రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయకూడదని గవర్నర్ తమిళిసై నిర్ణయించారు. రెండు స్థానాల్లో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను గత ప్రభుత్వం(బీఆర్ఎస్ సర్కారు) ప్రతిపాదించిన విషయం తెలిసిందే.ఆ ఇద్దరికీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయ్యేందుకు తగిన అర్హతలు లేవంటూ గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. తమ అభ్యర్థిత్వాల తిరస్కరణను సవాల్ చేస్తూ వారిద్దరూ(దాసోజు శ్రవణ్, సత్యనారాయణ) ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ల విచారణ అర్హతపై జనవరి 24న హైకోర్టులో విచారణ జరగనుంది.అయితే, ఆ రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టింది. గవర్నర్ పేర్కొన్న అర్హతలకు అనుగుణంగా ఇద్దరి పేర్లను కేబినెట్ ద్వారా ప్రతిపాదించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికను నిలిపివేస్తూ.. ఖాళీల భర్తీకి ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని నిర్ణయం తీసుకున్నారు.

రిట్ పిటిషన్లు పెండింగ్లో ఉండటంతోపాటు పెద్ద మనుషుల ఒప్పందంపై హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజ్ భవన్ పేర్కొన్నాయి. కాగా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే స్థానాలు ఎక్కువగా ఉండటం, ప్రభుత్వంలో ఉండటంతో గవర్నర్ కోటా సీట్లతో కలిపి మొత్తం నాలుగు సీట్లు దక్కించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.



# ఉపాధి రంగానికి ఊతం

- వైమానికరంగంలో ఎన్నో అవకాశాలు
- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా
- వింగ్స్ ఇండియా-2024 వైమానిక ప్రదర్శన కార్యక్రమంలో కేంద్రమంత్రి
- బేగంపేట విమానాశ్రయంలో నిర్వహణ
- కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గత రెండేళ్లలో ప్రయాణికుల సంఖ్య 260 మిలియన్లు పెరిగిందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా-2024 వైమానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ 2047 నాటికి విమానయాన రంగం 20 ట్రిలియన్ డాలర్ల వృఎద్ధిని సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం. పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించాం. ముంబయి, ఢిల్లీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్పోర్టులు అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇటువంటివి మరిన్ని నిర్మించాల్సి ఉంది. ఉడాన్ పథకం కింద జమ్మూకశ్మీర్లో హెలికాప్టర్ ప్రయాణాలు అమలు చేస్తున్నాం. కశ్మీర్ అభివృఎద్ధికి ఇది మరింత దోహదం చేస్తుంది. డ్రోన్లకు డిమాండ్ పెరగడంతో.. మహిళా పైలట్లను తీర్చిదిద్దుతున్నాం. ఉడాన్ 5.3ను నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇవాళ పలు విమానయాన సంస్థల మధ్య ఒప్పందాలు జరిగాయి. పౌర విమానయాన చరిత్రలో ఇది నిలిచిపోయే రోజు. అమెరికా, చైనా తర్వాత భారత్ అత్యధిక ఎయిర్క్రాఫ్టును కొనుగోలు చేస్తోంది. ప్రధాని మోదీ నేతృఎత్వంలో ఎంతో ముందుకు దూసుకుపోతున్నాం. సాధారణ పౌరుడికి సైతం విమాన ప్రయాణ సౌకర్యం కల్పించాలని మోదీ సంకల్పించారు. ఆ దిశగా ముందుకెళ్తున్నాం.. ఆకాశమే మన హద్దు అని సింధియా చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్లో వింగ్స్ ఇండియా ప్రదర్శన నిర్వహించడం సంతోషంగా ఉంది. తెలంగాణలో ఏవియేషన్ రంగానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. సులభతర వాణిజ్య విధానం ఇక్కడ అమలవుతోంది. ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలం. డ్రోన్ పైలట్లకు ఎక్కువగా శిక్షణ ఇచ్చి.. వ్యవసాయం, అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతల్లో డ్రోన్లు వినియోగిస్తున్నాం అని పేర్కొన్నారు.

20, 21వ తేదీల్లో సందర్శకులకు అనుమతి ప్రదర్శన కోసం లోహ విహంగాలు ఇప్పటికే బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నాయి. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృఎందం ఈనెల 18 నుంచి 21 వరకు విన్యాసాలు నిర్వహించనుంది. 18న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15 నుంచి 5, 19న ఉదయం 11 నుంచి 12 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 వరకు, సాయంత్రం 4.15-5 వరకు విన్యాసాలు ఉంటాయి. 20, 21వ తేదీల్లో సందర్శకులను అనుమతించనున్నారు. టికెట్ రూ.750గా నిర్ణయించారు. బుక్మైషో యాప్ ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. మూడేళ్లలోపు పిల్లలకు ఉచితం. 30 అడుగుల దూరంలో బారికేడ్ల నుంచి మాత్రమే చూసే అవకాశం ఉంటుంది.

**ప్రత్యేకతలివే..** : 106 దేశాల నుంచి ప్రదర్శనకు 1500 మంది ప్రతినిధుల హాజరవుతుండగా,
130 ఎగ్జిబిటర్స్, 15 చాలెట్స్
మొత్తం 25 రకాల విమానాల ప్రదర్శన ఉంటుంది.
ఎయిర్ ఇండియా ఏ350,
బోయింగ్ 777 ఎక్స్ (దేశంలోనే తొలిసారిగా ప్రదర్శన) ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది.

# కాంగ్రెస్ సర్కార్ కక్కుర్తి

- అప్పుడు తూలనాడారు
- ఇప్పుడు చెట్టాపట్టాల్
- బీజేపీ ఆదేశాల మేరకే తెలంగాణ కాంగ్రెస్ పని చేస్తోంది
- పాలక పక్షంపై మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు చేశారు. బీజేపీ ఆదేశాల మేరకే కాంగ్రెస్ నేతృఎత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అదానీ తో కలిసి పనిచేస్తోందని గురువారం నాడు ఇక్కడ ఆరోపించారు. బీజేపీ ఆదేశాల మేరకే కాంగ్రెస్ నేతృఎత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అదానీతో కలిసి పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో గురువారం మహబూబ్నగర్ జిల్లా పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో అదానీతో పోరాడుతున్న కాంగ్రెస్ తెలంగాణలో ఎందుకు కలిసి పని చేస్తోందని ప్రశ్నించారు.మోడీ, అదానీ ఒక్కటేనని రాహుల్ గాంధీ అంటారని, రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి హోదాలో కాంగ్రెస్ జాతీయ శిఖరాగ్ర సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోడీ, అదానీ ఒక్కటే అని అన్నారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి దావోస్ లో ఆయనతో ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇది అవకాశవాద, నీచ స్థాయి రాజకీయమని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మార్పు ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. అదానీ గ్రూప్ రాష్ట్రంలో పలు వ్యాపారాలలో రూ.12400 కోట్ల పెట్టుబడులను ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చిందని, కానీ వాటిని నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు.కాంగ్రెస్ చేసిన మొత్తం వాగ్దానాల సంఖ్య 420 అని కేటీఆర్ అన్నారు. వాటి గురించి ప్రజలకు, అధికార పార్టీకి గుర్తు చేయడం తమ పార్టీ బాధ్యత అని తెలిపారు. కాగాదావోస్లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్)లో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీతో సీఎం ఎ. రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల కోసం అదానీ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో నాలుగు ఎంవోయూలను కొన్ని సంవత్సరాల కోసం మార్చుకుంది.

# రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర నిధులు ప్రాధాన్యం

### బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ఇల్లందుకుంట మండలం లక్కాజిపల్లి గ్రామంలో వికసిత భారత్ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయో ప్రజలకు చెప్పుకుంటాయని కానీ కేంద్రం ఏం చేస్తుందో ప్రజలకు తెలిసే అవకాశం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉండదో అక్కడ కేంద్రం ఏం చేస్తుందో ప్రజలకు తెలియడం లేదు. కేంద్రం ఏం చేస్తుంది. ప్రజల కోసం ఆలోచించేవారెవరు మాటిచ్చి తప్పేవారెవరో ప్రజలకు తెలియడం లేదు. పదేళ్లలో మోదీ దేశ ప్రజలకు ఏం చేశారో చెప్పుకునే సంకల్ప యాత్ర వికసిత భారత్ యాత్ర. రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ అమలు చేసే పథకాలు.. మనం కట్టే పన్నుల ద్వారానే ఇస్తారు.. ఎవరి ఇళ్లలోంచి తెచ్చి ఇవ్వరు. కొందరు తాము జేబుల్లోంచి తెచ్చి ఇస్తామంటున్నామని చెప్పుకుంటారు అని ఈటల అన్నారు.కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు బాధ్యతగా పథకాలు అందిస్తున్నాయన్నారు. మోదీ ఎప్పుడూ కూడా నేను ఇది ఇచ్చాను. అది ఇచ్చానని చెప్పరని.. సేవ చేస్తున్నానంటారన్నారు. రైతులు పంట పండించేందుకు ఎరువులన్నీ అందిస్తోందన్నారు. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, యూరియా ? పొటాషియం ఒక్కో ఎకరాకు నాలుగింటిపై ప్రభుత్వ పరంగా మనకు వచ్చే సాయం రూ. 9200 అని చెప్పారు ఈటల. రాష్ట్ర ప్రభుత్వాల కంటే కేంద్రం చేస్తున్న సాయమే ఎక్కువన్నారు. రైతు బంధు 5 వేలిచ్చి అంతా మేమే ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. రూపాయి కూడా ప్రజలకు ఖర్చు కాకుండా ఆరోగ్యం అందినప్పుడే పేద ప్రజల్లో ధీమా ఉంటుందన్నారు ఈటల రాజేందర్. అనుకోకుండా వచ్చే ఖర్చుకు పేదలు ఆస్తులు అమ్ముకుంటున్నారని.. ఇలాంటి ఖర్చులు పేదలు భరించకుండా ప్రభుత్వ వైపు నుంచి భరించేలా చూడాలన్నారు. పేదవాళ్లకు రూపాయి ఖర్చు కాకుండా ఆరోగ్యం అందించేదే ఆయ్మాన్ భారత్ అన్నారు ఈటల రాజేందర్. రైతు కూలీలకు సైతం ఇన్సూరెన్స్ అందించాలన్నారు. కుటుంబ పెద్ద చనిపోయినప్పుడు ఆ కుటుంబం అనాథ కాకుండా చూడాలన్నారు. రైతు బీమా అర్హులకు మాత్రమే ఇవ్వాలన్నారు. పథకాలన్నీ పేదలకు మాత్రమే ఇవ్వాలని మోదీ చెవ్తున్నారన్నారు. బీఎండబ్ల్యూ కారుల్లో వచ్చే వారికి పథకాలివ్వమని మోదీ చెప్పారన్నారు. మోదీ పేదలకు ఎవరి రికమండేషన్లు లేకుండా పథకాలందిస్తున్నారన్నారు. రైతునే కాదు, రైతు కూలీలను ఆదుకోవాలన్నారు. కరోనా కష్టకాలంలో నెలకు మనిషికి 5 కిలోల చొప్పున నాడు మొదలుపెట్టి 2028 వరకు మోదీ ఇస్తానన్నారని ఈటల చెప్పారు. భాషలు, ప్రాంతాలు వేరైనా తామంతా భారతీయులమన్నభావన కలిగిస్తున్నారన్నారు ఈటల. నాడు రాష్ట్రపతి వెళ్లినప్పుడు అమెరికా సెక్యూరిటీ అధికారులు చెక్ చేస్తే.. ఇప్పుడు మన ప్రధానికి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నారన్నారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇండియా గొప్పదన్న భావన ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు, కేంద్ర పథకాల వివరాలను అందరికీ వివరించాలన్నారు ఈటల. నాయకులు కనిపించినప్పుడే పథకాలు అడగడం కాదని.. అర్హత ఉన్నవారు పథకాలను ఎన్నికలతో సంబంధం లేకుండా పొందాలన్నారు.

# బిజెపి మీడియా వర్క్ షాప్

### హాజరైన జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ సయ్యద్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర శాఖ మీడియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా వర్క్ షాప్ కు విశిష్ఠ అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ సయ్యద్ ఇస్లాం పాల్గొని సమావేశాన్ని ప్రారభించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు, జిల్లా అధికార ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతంతో సహా పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, విధివిధానాలపై కూలంకుశంగా చర్చించడంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలపై ఎప్పటికప్పుడు కౌంటర్ ఎటాక్ చేసేలా, మరింత యాక్టివ్ గా పనిచేసేలా ప్రణాళిక రూపొందించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన అభివృఎద్ధి, సంక్షేమం, సుపరిపాలన గురించి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మెజారిటీ సీట్లు గెలిపించుకునేలా ప్రోగ్రామ్స్ నిర్వహించేలా చర్చించి, అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం
- చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యం
- అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర స్థాయి ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అయిన గాంధీభవన్‌లో ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్సీ ,ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి మరియు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా ఆదివాసి కాంగ్రెస్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీప దాస్ మునిష్ కొనియాడుతూ గెలువు కోసం శ్రేణులు బాగా కృఎషి చేశారని అభినందనలు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలువుతూ తీర్మానం చేశారు .అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజన విభాగం కాంగ్రెస్ పార్టీ గెలువు గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని పిలువునివ్వడం జరిగింది.పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవాలని నాయకులకు, కార్యకర్తలకు దేశం చేశారు. అలాగే దేశంలో భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ చేపట్టిన భారత జోడో న్యాయ యాత్రఉద్దేశంను ప్రతి గిరిజన కుటుంబానికి చేరవేయాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృఎషిచేసిన ఆదివాసి కాంగ్రెస్ నాయకులను గుర్తించి రాష్ట్రంలో ఉన్న 54 కార్పొరేషన్లలో చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులు ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అలాగే జిల్లా అధ్యక్షులు, మండల మరియు డివిజన్ అధ్యక్షులు ఆదివాసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి క్షణంలో ఎమ్మెల్సీ టికెట్ మిస్



## ఖిన్నుడైన అద్దంకి దయాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడటంలో హైడ్రామా నడిచింది. కాంగ్రెస్ అధిష్టానం రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఎట్టకేలకు ప్రకటించినప్పటికీ అభ్యర్థులను ప్రకటించడానికి చివరి నిమిషంలో పరిస్థితుల్లో అనేక పలుకులు తిరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేస్తూ అధికారకంగా కాంగ్రెస్ప్రకటించడం విశేషం. కాగా, టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ లలో ఇద్దరిని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ తీవ్ర చర్చలే జరిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో కూడా ఈ విషయమై చర్చించారు. మంగళవారం రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ అద్దంకి దయాకర్కు, బలమూరి వెంకట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధం కావాలని సూచించారని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఆ ఇద్దరు నామినేషన్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.అయితే, ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. ఆశావాహుల్లో మరికొందరు ఉన్నట్లు సంకేతాలు వచ్చాయి. ఫలితంగా అభ్యర్థుల ఎంపికపై ప్రకటన ఇవ్వలేదు. బుధవారం పార్టీ అధిష్ఠానం అభ్యర్థులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుని అధికారక ప్రకటన వెల్లడించింది . ఈ జాబితాలోకి ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్లను ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఖిన్నుడయ్యారు. పార్టీకి తాను ఎన్నో సేవలు చేశానని, చివరికి తుంగతుర్తి టికెట్ కూడా వదులుకున్నానని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది

ఎమ్మెల్యే కోటా కింద ఎన్నికైన పాడి కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరిలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. ఈ క్రమంలో డిసెంబర్ 9వ తేదీన రాజీనామా చేశారు. దీంతో ఆ రెండు ఖాళీలను ఉప ఎన్నికల ద్వారా భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. నామినేషన్లు వేసేందుకు గురువారంతో గడువు ముగియనుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేప్రన్వకారం ఎమ్మెల్యేలు ఎక్కువ సంఖ్యలో ఉన్న కాంగ్రెస్రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలిచేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**తెలంగాణ ప్రభుత్వం**
మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్
**టెండరు ప్రకటన**
**నిట్ నెం. 13/SE/MB/ADBD/2023-24, తేది: 18-01-2024**
మిషన్ భగీరథ 2023-24 రాష్ట్ర ప్రణాళిక O&M గ్రాంట్ కింద SRSP-భైంసా సెగ్మెంట్‌లో కనెక్ట్ చేయబడిన అంశాలతో 33/11KV సబ్‌స్టేషన్ల O&M మొత్తం అంచనా వ్యయం విలువ:20.19 లక్షలు. టెండర్ షెడ్యూల్స్ 20.01.2024 03.00 గం॥ల నుండి 29-01-2024 మ॥ 3.00 గం॥ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరిన్ని వివరాలు www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, ఆదిలాబాద్
DIPR.RO.No.2490-DP/CL/Advt/1/2023-24, Dt : 18-01-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం,డివిజన్ నెం.19, శేరిలింగంపల్లి, G.H.M.C, యూసఫ్‌గూడ, హైదరాబాద్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
**నిట్ నెం.33/EE/DIV-19/SLPZ/GHMC/2023-24 తేది: 18-01-2024**
పనుల సంఖ్య: సివిల్ పనుల సంఖ్య 2. **అంచనా వ్యయం రూ. లక్షలలో : 28.40 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం** : 19-01-2024 మ॥ 2.00 గం॥ల నుండి 22-01-2024 మ॥ 2.00 గం॥ల వరకు మాత్రమే. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 19, GHMC, శ్రీ యు. రాజ్ కుమార్, సెల్ నెం. 9963550654. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ - 19, (SLPZ), GHMC
DIPR.RO.No.9541-PP/CL/Advt/1/2023-24 , Dt : 18-01-2024

సూర్య
విజయవాడ
శుక్రవారం
19 జనవరి 2024
4
సంపాదకీయం
editpage@suryaa.com

# సూడాన్ సద్దుమనిగేదెప్పుడు...?

15 ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు – సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ మరియు పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ మరియు లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి మరియు తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐ.ఒ.యం) డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పనిచేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే, ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ మరియు దీర్ఘకాలిక పరిష్కారాల వైపు వెళ్లడానికి మాకు అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు.

అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు, శరణార్థులు, తిరిగి వచ్చినవారు మరియు మూడవ–దేశ పౌరులతో సహా సంఘర్షణ కారణంగా ప్రభావితమైన 1.2 మిలియన్ల మందికి మద్దతుగా ఐ ఒ యం 2024లో 307 యు.యస్ మిలియన్ల కోసం విజ్ఞప్తిని ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సుడాన్ మరియు పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది – కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్ను పర్యవేక్షించడానికి. యు యన్ హైకమిషనర్ నియమించిన మానవ హక్కుల నిపుణుడు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని మరియు పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ మరియు పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు మరియు అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి మరియు తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరుపక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం చాలా కీలకం అని సూడానీస్ పౌర సమాజ ప్రతినిధులతో రెగ్యులర్ సమావేశాలలో మానవ బాధల యొక్క భయంకరమైన నివేదికలను తెలియ జేస్తున్నాయని ఇందులో రెండు పక్షాల ఏకపక్ష నిర్బంధ కేసులతో సహా సంఘర్షణకు సంబంధించిన వందలాది అనుమానాస్పదమైన బలవంతపు అదృశ్యాలు జరిగాయని అన్నారాయన. నౌయిసర్ జాతిపరంగా ప్రేరేపించబడిన హింస మరియు ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మరియు అనుబంధ అరబ్ మిలీషియా ఆఫ్రికన్ మసాలిత్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల నిర్బంధానికి సంబంధించిన నివేదికలు మరియు పౌరులను పాపులర్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకు పైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతో సహా మానవతా సహాయం మరియు రక్షణ అవసరం. మహిళలు మరియు బాలికలపై లైంగిక హింసకు సంబంధించిన తీవ్ర ఆందోళనకరమైన ఖాతాలు కూడా ఉన్నాయి, వాటిలో ఎక్కువ భాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ సభ్యులు మరియు వారి అనుబంధ మిలీషియాచే నేరారోపణ చేయబడుతున్నాయి. సుడాన్ అత్యంత సారవంతమైన భూమి. ఆహారం అయిపోతోంది మరియు లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్న శత్రుత్వాలు నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు మరియు బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉంది అని నౌయిసర్ చెప్పారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45 మంది సహాయక కార్మికులు చంపబడ్డారు లేదా నిర్బంధించబడ్డారు. దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత మానవతా సిబ్బంది మరియు సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది మరియు కోల్డ్ చైన్ స్టోరేజీని నిర్వహించడం మరియు నీటి పంపులను అమలు చేయడం వంటి కార్యకలాపాలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొనసాగకూడదు. పౌరులను రక్షించే ప్రాథమిక బాధ్యత కలిగిన సుడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా మరియు సంఘర్షణతో ప్రభావితమైన జనాభాకు మానవతావాద చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# వీడియో గేమింగ్ రుగ్మత అంచున బాలభారతం

**● అపరిమిత అంతర్జాల అందుబాటులోకి రావటం మరికొంత నష్టం ● గేమింగ్ రుగ్మత పర్యావసారం అనేక పరిణామాలకు దారి తీస్తున్న వైనం ● దుష్ప్రభావాలు గేమింగ్ రుగ్మత లక్షణాలు బోలెడు ● చికిత్సా మార్గాలున్నా పాటించని తల్లి దండ్రులు ● మర్పులు జరగుకుంటే సమాజంలో నిర్వీర్యం కానున్న యువతరం**

**జనక మోహన రావు దుంగ**
**8247045230**



నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ నానో యుగం వరకు మానవాళి పరిణామ క్రమంలో ఊహకందని మార్పులను చవిచూశాం. అంతర్జాల వలలో నవ్య నరులు తేలిపోతున్నారు. అరచేతిలో వైకుంఠం వలె స్మార్ట్ఫోన్ రూపాంతరం చెందింది. ఒక్క క్లిక్తో సమాచార సునామీ వెల్లువెత్తుతోంది. దూరాలు సమసిపోయాయి, సరిహద్దుల నిర్వచనాలు మారిపోయాయి. నేటి ఆధునిక మనిషి జీవనశైలిలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయి. చంటి పిల్లల నుంచి పండు ముసలి వరకు చరవాణి మోజులో ఊగిపోతున్నారు. సమాచార మాధ్యమాల వెల్లువతో క్షణాల్లో ప్రపంచ ఘటనలు మానవాళి చెంతకి అప్రయత్నంగానే చేరుతున్నాయి. స్మార్ట్ఫోన్, టాబ్, లాప్టాప్ వెలుగుల తెరలపై మనుషులు అతుక్కుపోతున్నారు. స్మార్ట్ఫోన్ చిత్రాలు చూపందే చంటోళ్లకు ముద్ద దిగడం లేదు. మైదానాల్లో ఆడాల్సిన పిల్లలు, యువత డ్రాయింగ్ రూమ్ లేదా బెడ్ రూమ్ల నుంచి వీడియో గేమ్స్ ఆడుతూ ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు. వీడియో గేమింగ్ సైట్లు/యాప్లు పుట్టగొడుగుల్లా వెలువడం కూడా గేమింగ్ రుగ్మతలకు కారణం అవుతున్నాయి. ఒక్క అమెరికాలోనే దాదాపు 10 శాతం వరకు జనాభా ఈ రుగ్మతలతో బాధపడుతున్నట్లు తేల్చారు.

రోజుకు ఏడెనిమిది గంటలు వీడియో గేమ్స్ మాయలో పడిపోయి భవిష్యత్తులను, ఆరోగ్యాలను కోల్పోతున్నారు. మితిమీరిన వీడియో గేమ్స్ ఆడుతున్న యువత దుష్ప్రభాలకు లోనవుతూ వీడియో గేమింగ్ రుగ్మతల (గేమింగ్ డిసార్డర్, డిజిటల్ డిజార్డర్) విష వలలో చిక్కి తీవ్ర మానసిక, శారీరక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. హైస్పీడ్ బ్రాడ్బాండ్, స్మార్ట్ఫోన్ ఉచిత డాటా అందరికీ అందుబాటులోకి రావడంతో బాలలు, యువతీయువకులు నిత్యం వీడియో గేమ్స్ చూస్తూ వ్యసనపరులు అవుతున్నారు. ఆన్లైన్ తరగతులు కొనసాగడంతో బాలలు, విద్యార్థినీవిద్యార్థుల చేతికి స్మార్ట్ఫోన్ లేదా లాప్టాప్లను అందిస్తున్నారు తల్లితండ్రులు. పిల్లలు ఏ సమాచారాన్ని, ఆటను, ఆడియోల మోజులో మునిగి పోతున్నారో తెలియడం లేదు. 12 ఏండ్ల లోపు బాలలు కూడా వీడియో గేమింగ్ రుగ్మతల బారిన పడడం విచారకరమని కుటుంబ పెద్దలు తెలుసుకోవాలి.

ఇలా వీడియో గేమ్స్, ఇంటర్నెట్ గేమ్స్ ఆడుతున్న యువత స్వయం నియంత్రణ కోల్పోయి దుర్వ్యసనాలపాలు కావడాన్ని వీడియో గేమింగ్ రుగ్మత లేదా గేమింగ్ అడిక్షన్ లేదా ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్ అని అంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓలోని మరో విభాగమైన ఇంటర్నేషనల్ క్లాసిఫికేషన్ ఆఫ్ డిసీజేస్(ఐసిడి)–11 నిర్వచనం ప్రకారం వీడియో గేమింగ్ దురలవాటుకు లోనైన బాలలు, యువతీయువకులు తమ చదువులను, ఉద్యోగాలను మరిచి అనేక గంటలు నీలి తెరల్లో దృష్టి కేంద్రీకరించి, దినచర్యను పక్కనబెట్టి అంతర్జాల ఆటల్లో సమయాన్ని వృథా చేయడమే కాకుండా పలు శారీరక మానసిక రుగ్మతలకు గురి కావడం సర్వసాధారణం అవుతున్నది. వీడియో గేమింగ్ రుగ్మతలతో వ్యక్తిగత, కుటుంబ, సామాజిక, విద్య, ఉద్యోగ ఉపాధులను సహితం నిర్లక్ష్యం చేయడాన్ని గేమింగ్ రుగ్మతలుగా గుర్తిస్తున్నారు. డిజిటల్ గేమింగ్ రుగ్మతను నిర్ధారించడానికి వ్యక్తి ప్రవర్తనను నిశితంగా, అలవాట్లలో వచ్చిన మార్పులను పరిశీలించాల్సి ఉంటుంది.

వీడియో గేమింగ్ క్రీడల్లో రోజుకు 7, 8 గంటలు వరకు గడపడం ప్రమాదకరమని, ఆసక్తి ఉన్న వారు రోజుకు అరగంట వరకు సమయాన్ని వెచ్చించవచ్చని, ప్రాథమిక విధులను మరిచి గంటల పాటు ఇంటర్నెట్ గేమింగ్ వలయంలో చిక్కితే పలు అనారోగ్యాలను ఆహ్వానించినట్లు అవుతుందని మరువరాదు. పిల్లలు, యువతను వీడియో గేమింగ్ రుగ్మత నుంచి తప్పించాల్సిన బాధ్యత తల్లితండ్రులు, కుటుంబ పెద్దలు, ఉపాధ్యాయుల మీద అధికంగా ఉంటుంది. వీడియో గేమింగ్ దురలవాటుతో క్షణికావేశం, నిరాశ, ఆందోళన, ఒంటరితనం, మానసిక వ్యాకులత, చురుకుదనం కోల్పోవడం, ఆకలి లేకపోవడం, నిద్ర లేమి, స్థూలకాయం, సామాజిక నైపుణ్యాలను కోల్పోవడం, బైపోలార్ రుగ్మతలు, హింసా ప్రవృత్తి పెరగడం, కంటిపై భారం, చిరుప్రాయంలోనే కంటి అద్దాలు రావడం, మెడ/వెన్ను నొప్పులు, పనిలో ఏకాగ్రత లోపించడం, విచిత్ర ప్రవర్తనలు లాంటి తీవ్ర ప్రభావాల్ని చూపే అనారోగ్యాలు కలుగుతాయి. వీడియో గేమింగ్తో మానసిక వ్యాకులత దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంటుందని పరిశోధనలు వివరిస్తున్నాయి.

చదువు/ఉద్యోగ/వృత్తి/ఉపాధుల్లో శ్రద్ధ లోపించడం, ఎక్కువ సమయం గేమింగ్ గురించి ఆలోచించడం/ఎల్లవేళలా ఆడాలనిపించడం, చికాకు పెరగడం, ఇతరులకు దూరంగా ఉండడం, సామాజిక మానవ సంబంధాలకు చొరవ చూపకపోవడం, తల్లితండ్రులతో అబద్ధాలు చెప్పడం, వ్యక్తిగత శుభ్రతకు అయిష్టత చూపడం, బడికి/క్లాసులకు డుమ్మా కొట్టడం, తప్పు చేసినట్లు తలదించుకోవడం లాంటి లక్షణాల ద్వారా గేమింగ్ రుగ్మతలను గుర్తిస్తారు. వీడియో గేమింగ్ క్రీడలను ఆడే వారిలో డోపమిన్ రసాయనం అతిగా విడుదల కావడంతో మెదడు పనితీరు ప్రభావితం అవుతుందని వివరిస్తున్నారు.

ఇంటర్నెట్ గేమింగ్ లేదా టెక్నాలజీ రుగ్మతలను కట్టడి చేయడానికి సైకోథెరపీ లేదా టాక్ థెరపీ ఉపయోగపడుతుంది. గేమింగ్ డిజార్డర్ చికిత్సకు మానసిక వైద్యులు(సైక్రియాట్రిస్ట్), మనస్తత్వవేత్త(సైకాలజిస్ట్)లను సంప్రదించాల్సి ఉంటుంది. అందుబాటులో ఉన్న చికిత్సల్లో కాగ్నిటివ్ బిగేవియరల్ థెరపీ, గ్రూప్ థెరపీ, ఫామిలా లేదా మ్యారేజ్ కౌన్సిలింగ్ విధానాలు ప్రయోగిస్తారు. గేమింగ్ రుగ్మతకు చికిత్స కన్న వాటి వలలో పడకుండా తల్లితండ్రులు జాగ్రత్త పడడం ఉత్తమమైన మార్గమని తెలుసుకోవాలి. మానసిక చికిత్సతో పాటు కుటుంబ సభ్యుల పాత్ర, జీవనశైలి మార్పులకు ప్రయత్నించడం లాంటి చర్యలు కూడా సత్ఫలితాలను ఇస్తాయి. డిజిటల్ యుగం తెచ్చిన అభివృద్ధి వరంతో పాటు ఇలాంటి దుష్ప్రభావాలు కూడా శాపంగా మారడం విచారకరం.

వెలుతురు వెంట నీడ, పగలు వెంట రాత్రి, సుఖం వెంట దుఃఖం, శాస్త్ర సాంకేతిక ఉపయోగాల వెంట దుష్ప్రభావాలు జతగా ఉంటాయి. సాంకేతిక కత్తికి ఇరువైపుల పదునుంటుంది. కత్తిని ఏలా వాడుకోవాలో వినియోగదారుడి విజ్ఞతకే వదిలేయాలి. కత్తులతో కూరగాయలను కోయడమే కాదు పీకలు కూడా కోయడం సాధ్యమే. ప్రతి ఒక్కరు ఆధునిక శాస్త్రసాంకేతిక ఆయుధాన్ని మానవాళి సుస్థిరాభివృద్ధికి మాత్రమే వినియోగించుకోవాలని, జాతి తిరోగమన చర్యలకు వినియోగించరాదని తెలుసుకోవాలి. ఈ విషయాలను అర్థం/ఆకలింపు చేసుకొని నేటి యువత తాము ఎదుగుతూ దేశాభివృద్ధిలో పాల్గొనాలని మనసారా ఆశిద్దాం. గేమింగ్ డిజార్డర్ను మానవ నివాస బార్డర్ ఆవలికి తరిమేద్దాం.

# ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతున్న పాలన

**● 6 గ్యారంటీల అమలు కోసం ప్రజల్లోకి వెళ్లిన ప్రభుత్వం ● పదేండ్లలో లేని ప్రజల భాగస్వామ్యం ● గత ప్రభుత్వ హాయంలో గోప్యంగా సాగిన పాలన ● ప్రజా సంబంధాలు కరువు, ధర్నా చౌక్ ఎత్తివేత ● కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల సానుకూలంగా స్పందిస్తున్న ప్రజానీకం**

**విద్య వెంకట్,**
**తెలంగాణ బ్యూరో 9391618181**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యంతో పాలన కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా ప్రజల్లోకి వెళ్ళింది. దరఖాస్తులు తీసుకోవడం మొదలు పథకాలను అమలు చేయడంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే ప్రారంభించింది. దీంతో ప్రజల నుండి సానుకూలంగా స్పందన లభిస్తుంది. గత ప్రభుత్వంలో అధికార పార్టీ ఏకంగా ధర్నా చౌక్ ని ఎత్తివేయడంతో నిరసన కారుల నుండి వ్యతిరేకత ఏర్పడింది. చివరకు కోర్టు అనుమతితో ధర్నా చౌక్ ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధర్నా చౌక్ ను ఎత్తివేస్తున్న విషయాన్ని ఖండించి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన దూరాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించే కార్యక్రమాలపైనే దృష్టి సారించింది. ప్రజలే కేంద్రంగా, పాలన కొనసాగే విధంగా ప్రజా పాలనా కార్యక్రమాన్ని చేపట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వ ఆయంలో ప్రజల వద్దకు పాలన జన్మభూమి స్వర్ణాంధ్రప్రదేశ్ లాంటి పథకాలు ప్రజల వద్దకు వెళ్లి అధికార గణం సమస్యలు పరిష్కరించింది.

సాధారణంగా ప్రజాస్వామ్యం లో పాలకుడు ప్రజల మధ్య నిరంతరం తిరుగుతూ, వారి సమస్యలను వారి అవసరాన్ని అడిగి తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారితో మమేకమై పని చేయవలసిన బాధ్యత ఉంటుంది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థలో పాలకులకు ఉండవలసిన అతి ప్రధానమైన లక్షణం. కానీ ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వంటి విపత్తులు సంభవించిన విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజల్లో మనోధైర్యాన్ని నింపే ప్ర యత్నం కొంచెం కూడా జరగలేదు. ఇలాంటి వైఖరి వలన .. పరిపాలన లేదు అన్న భావన ప్రజల్లో తీవ్రతరమైంది. పాలకుడు తీసుకున్న నిర్ణయాల కు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి సంబంధం లేకుండా పోయింది. ప్రజల అవసరా లుఒకరకంగా ఉంటే, ప్రభుత్వం నిర్ణయం మరొక రకంగా ఉంటూ పాలన సాగింది. పాలన సాగిన వైనం చూస్తే రాజు మాటే శాసనం అన్న సినిమా డైలాగును తలపించేదిగా పాలన సాగింది. ఆధునిక కాలంలో దేశాభివృద్ధి అనేది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాలపైన ఆధారపడి ఉంటుంది. ప్రజలతో ఎంత దగ్గరగా సంబంధాలు కలిగి ఉంటే అంతగా అభివృద్ధిని సాధించవచ్చు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నపాలకులు అందరూ ఆమోదించి అనుసరిస్తున్న ప్రధానమైన పాలనా సూత్రం కూడా ప్రజా సంబంధాలే. ఎవరి కోసమైతే పని చేస్తున్నారో వారినే విస్మరించి విజయం సాధించలేం అన్న సత్యాన్ని తెలుసుకోవాలి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు మొట్టమొదటగా చేయవలసిన పని ఏమిటంటే, ప్రజలతో మంచి సంబంధాలు పెట్టుకొనని వారిని అన్ని స్థాయిల్లో భాగస్వాములను చేయటానికి అవసరమైన తక్షణ చర్యలు చేపట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత కనబడుతుంది

గత ప్రభుత్వ విధానాలు అన్ని ఫలితాలు రాబట్టలేని దండయాత్రగా భావించవచ్చు. ఈ దండయాత్రలో వేల కోట్ల రూపాయల ప్రజా సంపదంతా వృథా అయిపోయింది. ప్రజాభిప్రాయాలకు విలువనివ్వని ప్రభుత్వాలు అధికారంలో ఎక్కువ కాలం ఉండబోవు అని చరిత్ర చెప్తున్న సత్యం. అందుకు చరిత్రలో ఎన్నో రుజువులు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో నిరంకుశత్వ పాలనకు చోటు లేదు అని ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టం చేసింది. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం నిరంతరం ఒక ఉద్యమంలా సాగాలి. ప్రజలే కేంద్రంగా పాలన సాగినంతకాలం ప్రభుత్వాలకు తిరుగు ఉండదు. నేటి ప్రజాపాలనభవిష్యత్ పాలనకు మార్గదర్శనంగా నిలబడుతుంది.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో జనాభాపరంగా భౌగోళికంగా చిన్న రాష్ట్రంగా ఆవిర్భ వించింది. రాష్ట్రం చిన్నదైంది. కానీ, పరిపాలన ప్రజలకు దూరమైంది. చిన్న రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించబడతాయని అంతే స్థాయిలో తమ అవసరాలు తీరుతాయని, ఊహించనివిధంగా అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురు చూశారు. కానీ, పాలకుల వైఖరి వలన పరి పాలన ప్రజలకు అందనంత దూరంగా ప్రయాణా న్ని సాగించింది. రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రజ లకి ప్రభుత్వానికి మధ్య దూరం క్రమంగా పెరిగిన మాట వాస్తవం. దాంతో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పెరిగిన దూరం వలన సమస్యల చిట్టా పెరిగిపోవటానికి దారితీసింది. నాలుగున్నర లక్షలకు పైగా ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయి అంటే, పరిపా లన ఎంత భాధ్యతా రహితంగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. పాలకులు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం పైన దృష్టి పెట్టలేదు. పాలకులు ప్రజలకు చాలా దూరంగా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజలకు, ప్రభుత్వా నికి మధ్యదూరం ఈ స్థాయిలో పెరగలేదు అనేది వాస్తవం. నాటి ప్రభుత్వాలు కూడా ప్రజలకు దగ్గర కావటానికి వివిధకార్యక్రమాలు చేపట్టినాయి. అవి ప్రజల వద్దకు పాలన, జన్మభూమి వంటి కార్యక్ర మాలు ప్రజల్లో పాలనా పరమైన అవగాహనను పెంపొందించాయి. అందుకు విరుద్ధంగా కొత్త తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో ఎక్కడ విన్నవించుకోవాలో తెలియని ఆగమ్య గోచరంగా పరి పాలన జరిగింది. ప్రజా సంబంధాలను పూర్తిగా ధ్వంసం చేసి, నిరంకుశ పాలనను తలపింపచేసింది. ఒక రకంగా చెప్పాలంటే మనం భారత రాజ్యాంగం ఏర్పాటుచేసిన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం అన్న విషయాన్ని పాలకులు మర్చిపోయి ప్రవర్తిం చారు. వారు వ్యవహరించిన తీరు వల్ల ప్రజలు విసిగి వేసారిపోయారు. పరిపాలన అంతా రహస్య పూరితం కావటాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు గడీల పాలనగా విమర్శలు వెలువత్తాయి.

గత పాలనకు భిన్నంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రితో సహా మంత్రులు అందరు ఏకమై భవిష్యత్తు పాలన కార్యచరణ పై అధికారులతో చర్చలు జరిపి నిర్ణయాలకు సిద్ధమయ్యారు. మంత్రివర్గ కూర్పులో సైతం విమర్శనాత్మకంగా లేకుండా మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఆయా శాఖలకు సంబంధించి సమీక్షలు రివ్యూలు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ గత పాలనకు భిన్నంగా పరిపాలన కొనసాగుతోంది. గత రెండు పర్యాయాలు అధికారంలో కొనసాగిన ప్రభుత్వానికి భిన్నంగా మంత్రులు, అధికారులు నిర్ణయాలు తీసుకోవడంతో పాలనలో మార్పు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రయత్నంలోనే ఇంటలిజెన్స్ చీఫ్ గా శివధర్ రెడ్డిని నియమించింది. డిజిపిగా తాత్కాలికంగా కొంత పాటు రవి గుప్తను కొనసాగించి ఆ తర్వాత పూర్తిస్థాయి డీజీపీగా నియమించారు. ఇక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా శాంత కుమారిని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్రెండ్లీ గా ఉంటున్నామని ఉద్యోగులను తాకట్టు పెట్టి గత ప్రభుత్వంలో అధికార పార్టీకి అంటిపెట్టుకొని ఉన్న అంట కాగిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు వంకాయలపాటి మమతను బదిలీ చేసి ఆ స్థానంలో ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్ ను నియమించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వంకాయలపాటి మమత చందానగర్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసే శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ గా, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా పదేళ్ల వరకు పనిచేశారు. కొత్త ప్రభుత్వం ఏకంగా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలుపైనే బదిలీ వేటు వేయడంతో అధికారుల్లో దడ మొదలై పైరవీకారులకు చెక్ పెట్టినట్లు అయింది. ప్రతిష్టాత్మక హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సిపిలను బదిలీ చేసి సమర్థవంతమైన అధికారులను నియమించారు. తప్పు చేసిన ఇద్దరు అధికారులను ఏకంగా సస్పెండ్ చేసి పోలీస్ పరిపాలన లో కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారు. మరోవైపు భూకబ్జాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ఐపీఎస్ అధికారులు సైతం సస్పెండ్ చేశారు. ఆయనపై భూ కబ్జా కేసు నమోదు చేసి రిమాండ్ సైతం తరలించారు. మరోవైపు హైదరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల ప్రధాన పోలీస్ స్టేషన్ ల పోస్టింగులు మార్చి సమర్థవంతమైన అధికారులను నియమించారు. ఇందులో భాగంగా గతంలో లూప్ లైన్ లో ఉన్న అధికారులకు వారి స్థాయికి తగ్గట్టు పోస్టింగులు ఇచ్చి కొత్త ప్రభుత్వ ప్రత్యేకతను నిరూపించారు. దీంతో గతంలో పైరవీ కేంద్రాలుగా ఉన్న పోలీస్ స్టేషన్ లు నేడు రాజకీయ పార్టీల నాయకులు పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటేనే చంపుతున్నారు. అదేవిధంగా రెవెన్యూ శాఖలో సైతం మార్పుల్లో భాగంగా పనిచేసే అధికారులకు పట్టం కట్టడం నూతన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్యం పరిపాలనలో ఎవరి బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాలన్న తీరుతో ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వంలో మార్పు కనిపించడంతో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా కనిపిస్తోంది. అధికారుల్లో జవాబు దారితనాన్ని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.

సామాన్యుడి చేతిలో వజ్రాయుధం అని చెప్పుకొనే సమాచారహక్కు చట్టాన్ని అమలు చేయడానికి అనేక ఆటంకాలు సృష్టించబడ్డాయి. ప్రభుత్వజీ.వోలు గానీ ఇతర నిర్ణయాలుగానీ ప్రజలచేతికి అందకుండా అత్యంత గోప్యంగా ఉంచి పాలన సాగించారు. ప్రజలు అప్రమత్తం కాకుండా అతి జాగ్రత్తలు తీసుకుంది. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని లేకుండా చేయాలని చూసింది. ఇలాంటి చర్యల వలన ప్రభుత్వ విధానాలు ఏమిటో, చేపట్టే చర్యలు ఏమిటో ప్రజలకు తెలియకుండా పోయాయి. పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచి ప్రజలకు చేరువ అయ్యే చట్టాలు కార్యక్రమాలు దాదాపుగా కనుమరుగు అయినాయి. పరిపాలనలో అన్ని స్థాయిల్లో ప్రజల భాగస్వామ్యం ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ లేకుండా పోయింది. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యం అనే భావనకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వ లేదు. వాస్తవంగా అంతర్జాతీయంగా పాలన వ్యవస్థలో ప్రజల యొక్క భాగస్వామ్యానికి రోజురోజుకు ప్రాధాన్యం పెరుగుతూ పోతుంటే, అందుకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రజల భాగస్వామ్యం క్రమంగా తగ్గుతూ వచ్చింది. తద్వారా మొత్తం పాలన యంత్రాంగం నిష్పత్తువగా తయారై తన శక్తి సామర్థ్యాలను కోల్పోవటానికి దారితీసింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతోపాటు విదేశీ పర్యటనలు చేస్తూ రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్న తీరు ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society**
**Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## మనువు విగ్రహాన్ని తొలగించాలి

నాయకులు రాతిబొమ్మలతో రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు.రామమందిరం పేరుతొ ప్రజలలో పేరుకుపోయిన భక్తిని మతాన్ని ఉపయోగించుకుని మోడీ మరలా ప్రధాని కావాలని చూస్తున్నాడు.

నెను అందుకేవుట్టాను అన్నట్లుగా ఆయనవ్యవహారం ఉంది .ఇక్కడ రాష్ట్రముఖ్యమంత్ర కూడా బెజవాడలో 125 అడుగుల అంబెద్కర్ విగ్రహాన్ని ఏర్పటుచేసి ఓట్లు పొందాలనిచూస్తున్నాడు.ఎవరయినా మంచి పరిపాలన చేసి , ప్రజల మెప్పుపొంది ఎన్నికలలో గెలవచ్చు .ఎవరికి అభ్యంతరం ఉండదు .అయితే రాజ్యాంగబద్ధంగా వ్యవహరించవలసిన న్యాయవ్యవస్త కూడా మతానికో , ఇంకోదానికో లోనై వ్యవహరించటం సరిఅయినదికాదు.హిదూమతానికి పవిత్రగ్రంథం మనుధర్మశాస్త్రం.బ్రిటీష్ వాళ్ళు రాకముందు మనదేశంలొ ంతాకూడా మనుధర్మ శాస్త్రంలోని సూత్రాలప్రకారమే నడిచింది .స్వతంత్రం వచ్చినతరువాత రాజ్యాంగము ప్రకారం పారిపాలన చెయ్యాలి.అందరుకూడా దానిప్రకారం పనిచేస్తామని ప్రమాణము చేసినవారే !జడ్జీలు కూడా అలాగె ప్రమాణము చేసినవారే !

మరి ఒకమతస్తులు ఆరాధించే మనుధర్మశాస్త్రము వ్రాసిన మనువు విగ్రహాన్ని రాజస్థాన్ రాష్ట్రములోని జైపూర్ హైకోర్టు ప్రాంగణములో 1989 మార్చిలో ఏవిధంగా ఏర్పాటుచేసారో చెప్పాలి .ఇదిఖచ్చితంగా రాజ్యాంగవ్యతిరేక చర్య.ఖచ్చితముగా ఈవిగ్రహాన్ని అక్కడినుండి తొలగించాలి.మనుషులందరు ఒకటికాదు , కులాలబట్టి ఒకరు గౌరవింపదగినవారు , ఒకరు అంటరానివారు , వీరు మూతికిముంత , ముడ్డికి చేట కట్టుకొనితిరగాలి అనివ్రాసిన మనువు విగ్రహం సాక్షాత్తు న్యాయం చెప్పవలసిన కోర్టుల్లో ఎలా ఏర్పాటుచేస్తారు సూద్రుడు తప్పుచేస్తె తలతీసేయ్యాలి , చెయ్యినరకాలి , నాలిక కోసేయ్యాలి ,చెవిలోసీసం పొయ్యాలి , అదే తప్పు బ్రహ్మడు చేస్తే క్షమించి వదిలెయ్యాలి అనిచెప్పే ధర్మశాస్త్రాన్ని వ్రాసిన మనువు విగ్రహం ఏర్పాటుకు సిగ్గువెయ్యలేదా ఆప్రభుత్వానికి ?మనుధర్మశాస్త్రము ఒకటవ అధ్యాయము 30 శ్లోకములో బ్రహ్మ లోకవిస్తరణ కోసం తన ముఖమునుండి బ్రాహ్మడిని , భుజాలనుండి క్షత్రియులను , తొడలనుండి వైస్యులను , పాదాలనుండి సూద్రులను వుట్టించాడట !ఇంతటి అశాస్త్రీయమైన రాతలురాసిన మనువు విగ్రహం , న్యాయాన్ని చెప్పవలసిన కోర్టుప్రాంగణములో ఎలా ఎర్పాటుచేస్తారు ?

ఐదవ అధ్యాయము 148 శ్లోకములో స్త్రీ బాల్యములో తండ్రివద్ద , యవ్వనంలో భర్తవద్ద , భర్తచనిపోయిన తరువాత వుత్రులవద్ద ఉండాలితప్ప స్త్రీలకు స్వేచ్ఛలేదు అనిచెప్పిన మనువుకు విగ్రహం చేసినవారు స్త్రీలపట్ల ఎలావ్యవహరిస్తారు ,?.అదే అధ్యాయంలో 154 శ్లోకములో భర్త సదాచారుడు కాకున్నాను , వ్యభిచారుడైనను , మంచిగుణములు లేకున్నను ఎల్లవుడు భర్తను దేవునివలె పూజింపవలెను ....ఔరా ..ఏర్పాటుచేసినవారు దీనికి ఏమి చెవుతారు !ఇంతటి అశాస్త్రీయమైన , అమానవీయమైన గ్రంధాన్ని వ్రాసిన మనువు విగ్రహాన్ని రాజస్టాన్ హైకోర్టు ప్రాంగణంనుండి తక్షణమె తొలగించాలి..

**నార్నెవెంకటసుబ్బయ్య.**
**9290617819**

# అయోధ్యకు పట్టు వస్త్రాలు పంపిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం



ప్రవీణ్ సగర, మురళీ సగర, ఎం.రాజు సగర, రోహిత్ సగర, నర్సింహ్మా సగర తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అయోధ్యలో శ్రీ సీతారామచంద్ర స్వాములవారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ తరవున పట్టు వస్త్రాల ను పంపించింది. తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర ద్వారా ఈ పట్టు వస్త్రాలను పంపించడం జరిగింది. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని రాష్ట్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామికి, పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. గచ్చిబౌలి అంజయ్య నగర్ పురవీధులలో జై శ్రీరాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలను మర్క సురేష్ సగర ద్వారా వాహనంలో అయోధ్యకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, కమతం వేణుగోపాల్ సగర, సంయుక్త కార్యదర్శి పి.ధామోదర్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కెపి రాములు సగర, వ్యవస్థాపక అధ్యక్షులు గిన్నె భీమయ్య సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవిసగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయిగణేష్ సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, గ్రేటర్ యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దిండి సాయిబాబ సగర, స్థానిక అంజయ్యనగర్ సంఘం అధ్యక్షులు మోడల నర్సింహ్మా సగర, ప్రధాన కార్యదర్శి గడ్డపార రవిందర్ సగర, గౌరవ సలహాదారులు మణ్యంకొండ సగర, ఉపాధ్యక్షులు గుంటి కృష్ణ సగర, దిండి తిరుపతయ్య సగర, నాయకులు మంకుశ సగర, కురుమయ్య సగర, రాజు సగర, ఎం.

# ఆత్మరక్షణ చర్యలను అర్థం చేసుకోగలం..

● పాక్‌లో ఇరాన్ దాడులపై భారత్

● జైష్ అల్ అదిల్ మిలిటెంట్ గ్రూపు స్థావరాలపై ఇరాన్ దాడి





డిల్లీ: బలూచిస్థాన్లోని మిలిటెంట్ల స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడటంపై భారత్ సున్నితంగా స్పందించింది. ఇది పూర్తిగా ఇరాన్, పాక్ అంతర్గత వ్యవహారమని వ్యాఖ్యానిస్తూనే.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకునే చర్యలను అర్థం చేసుకోగలమని విదేశాంగ కార్యదర్శి రణ్ధీర్ జైస్వాల్ అన్నారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎప్పటికీ రాజీ ఉండదని స్పష్టం చేశారు. 2019 ఫిబ్రవరిలో కశ్మీర్లో పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్లోని బాలాకోట్లో జైషే ఉగ్రస్థావరాలపై భారత్ వైమానిక దాడులు చేసిన విషయం తెలిసిందే. బలూచిస్థాన్లోని జైష్ అల్ అదిల్ మిలిటెంటు గ్రూపునకు చెందిన రెండు స్థావరాలపై ఇరాన్ దాడి చేయగా, దీన్ని పాక్ తీవ్రంగా పరిగణించింది. తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాకిస్థాన్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో స్పందించడానికి ఎన్నో మార్గాలుండగా దాడులను ఎంచుకోవడం సరికాదని అభిప్రాయపడింది.

# వైసీపీ ఫోర్త్ లిస్ట్ రెడీ.. వారికే సీట్లు...!



అమరావతి: వైసీపీ నాలుగో జాబితాపై కసరత్తులు పూర్తి అయ్యాయి. పలు నియోజకవర్గాలకు అభ్యర్థులను మార్చాలని నిర్ణయించిన వైసీపీ అధిష్టానం ఈ మేరకు పలువురు పేర్లను పరిశీలించింది. చివరకు 8 నుంచి 9 మందిని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మరికాసేపట్లోనే వైసీపీ నాలుగో జాబితాను ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ, మంత్రి బొత్స, ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించనున్నారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే మూడు జాబితాలు విడుదల చేసింది. ఈ జాబితాల్లో పలువురికి సీట్లు దక్కగా ఆశావహులకు నిరాశ ఎదురైంది. దీంతో ఆయా నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నారు. వారికి ప్రాధాన్యతనిచ్చే పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పలువురు అయితే ఏ పార్టీలో చేరేది ఇప్పటికే స్పష్టం చేశారు.

మరోవైపు వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి మరోసారి అధికారం చేపట్టేందుకు శరవేగంగా పావులు కదుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు చేయించిన పలు నియోజకవర్గాలకు ఇంచార్జులను మార్చితే మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిసింది. దీంతో చాలా నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జులను నియమించారు. తాజాగా కూడా మరో జాబితాను విడుదల చేయబోతున్నారు. లిస్టు విడుదల తర్వాత ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# అయోధ్య రాముడు బీజేపీకి ఎన్నికల అస్త్రం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: అయోధ్య రాముడిని బీజేపీ ఎన్నికల అస్త్రంగా మార్చుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి సంచలన ఆరోపణలు చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని వివరించారు. హడావిడిగా 22వ తేదీన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారని మండిపడ్డారు. దీనిని శంకరాచార్యులు, మఠాధిపతులు వ్యతిరేకించారని తెలిపారు. తమ స్వార్థం కోసం హిందూ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నాడు రేణుకా చౌదరి మీడియాతో మాట్లాడారు. హిందువు ఎలా ఉండాలో బీజేపీ నేతలు చెబితే నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదని రేణుకా చౌదరి అన్నారు. శ్రీరాముడిని దర్శించుకోవడానికి బీజేపీ నేతల అనుమతి అవసరం లేదన్నారు. రాముడి దర్శనం కోసం ఆహ్వానం ఉంటే చాలు అని చెప్పడానికి బీజేపీ నేతలకు ఏ అర్హత ఉందని రేణుకా చౌదరి ప్రశ్నించారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు శ్రీరాముడిని దర్శించుకుంటామని తెలిపారు. రాముడు చూపిన బాటలో నడుస్తున్నామని వివరించారు. జనవరి 22వ తేదీన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టేందుకు గల కారణాన్ని రేణుకా చౌదరి వివరించారు. 22 తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని తెలిపారు. అంతకుముందు ప్రాణ ప్రతిష్ఠ చేయడంతో ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. ఈ సారి ఎన్నికలకు రాముడిని అస్త్రంగా వాడుకోవాలని బీజేపీ అనుకుంటుందని పేర్కొన్నారు. వారి ఆటలు ఇక సాగవని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని తెలిపారు.

# నిలకడగా తమ్మినేని ఆరోగ్యం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః సీపీఎం సీనియర్ నాయకుడు తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు స్పందిస్తున్నారని ఏఐజీ ఆస్పత్రి వైద్యులు విడుదల చేసిన హెల్త్‌బులెటెన్‌లో పేర్కొన్నారు. ఆయనకు వైద్యుల పర్యవేక్షణలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, చికిత్సకు స్పందిస్తున్నారని మరో 24-48 గంటలు చాలా కీలకమని తెలిపారు. ఆయనను సీపీఎం బీవీ రాఘవులు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు ఆందోళన చెందొద్దని, ఆస్పత్రికి రావద్దని సూచించారు.

# దేశమందరినీ ఆహ్వానించి రాష్ట్రపతిని ఆహ్వానించరా

**రామమందిర ప్రారంభ పిలుపులపై టీ కాంగ్రెస్ ఫైర్**

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః అయోధ్య రామమందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్మ్‌కి ఆహ్వానం లేకపోవడం చాలా దారుణమని టీ కాంగ్రెస్ నేత రాముల నాయక్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాముడు సీత సమేతంగా అడవులలో జీవించినవుడు శబరి అనే ఆదివాసీ మహిళ ఆకలి తీర్చింది. రాష్ట్రపతి హోదా లో దేశ ప్రథమ మహిళగా ఉన్న ఒక ఆదివాసీ మహిళ ను ఎలా అవమాన పరుస్తారు. ఇది దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు చాలా ఆవేదనకు గురైంది.. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆదివాసీలను అవమాన పరచడం అలవాటు అయింది. భర్త లేదని ముర్మ్‌ని అవమాన పరుస్తున్నారు. మరి మోడీకి భార్య లేదు కదా ఆయన ఎలా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆదివాసులను అవమాన పరిస్తే బీజేపీ తగిన మూల్యం చేలించాల్సి వస్తుంది. వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మ్‌ని గౌరవించి ఆమెను సాదరంగా ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

# 4 కోట్ల మంది ప్రజలకు డిజిటల్ హెల్త్ కార్డులు

● దావోస్‌లో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి ● ప్రజలందరికీ ఉత్తమ వైద్యసేవలు అందించాలనేదే నా లక్ష్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ప్రజలందరికీ ఉత్తమ వైద్యసేవలు అందించాలనేదే నా లక్ష్యంమన్న ఆయన, డిజిటల్ ఆరోగ్య కార్డుల డేటా భద్రత, ప్రైవసీని కాపాడుతామని హామీ ఇచ్చారు. దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో హెల్త్ కేర్ డిజిటలీకరణ అంశంపై రేవంతడ్డి మాట్లాడారు. నాణ్యమైన వైద్యసేవలు పొందడం ఖర్చుతో కూడుకున్న విషయమన్న ఆయన, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ వైద్యసేవలకు, సాఫ్ట్వేర్ సేవలకు హైదరాబాద్ రాజధాని అన్న రేవంత్ రెడ్డి...పప్రంచ వ్యాక్సిన్లు, ఔషధాల్లో 33 శాతం హైదరాబాద్లోనే ఉత్పత్తి అవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అత్యుత్తమ సాంకేతికత సాయంతో నాణ్యమైన వైద్యసేవలు అందిస్తామని, ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. 7 వేల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు మరోవైపు దాదాపు 37 వేల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి. 12,400 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. అదానీ ఎయిరోస్పేస్ పార్కులో కౌంటర్ డ్రోన్, క్షిపణుల పరిశోధన, అభివృద్ధి, డిజైన్, ఉత్పత్తిపై పదేళ్లలో వెయ్యి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుంది. ఇంటిగ్రేటెడ్ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్న సీఎం రేవంతడ్డి ప్రతిపాదనకు గౌతం అదానీ అంగీకరించారు. అంబుజా సిమెంట్స్ పరిశ్రమను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1400 కోట్ల రూపాయలతో దాదావు 70 ఎకరాల్లో ఏటా 60 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ను నెలకొల్పనుంది. అదానీ ఎంటర్ ప్రైజెస్ చందనవెల్లిలో 5 వేల కోట్ల రూపాయలతో 100 మెగావాట్ల డేటా సెంటర్ను నెలకొల్పనుంది. అదానీ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం నాలుగు ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకుంది.

**జేఎస్డబ్ల్యూ పెట్టుబడులు 9 వేల కోట్లు :** మరో పారిశ్రామిక దిగ్గజం జేఎస్డబ్ల్యూ గ్రూప్ 9 వేల కోట్ల రూపాయలతో పంప్ స్టోరేజీ ప్రాజెక్టులు నెలకొల్పేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐదేళ్లలో 8 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా 6వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. లిథియం, సోడియం బ్యాటరీలను తయారు చేయనుంది గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ. రాష్ట్రంలో గంటకు 12.5 గిగా వాట్ల సామర్థ్యంతో సెల్లు తయారీ సంస్థను నెలకొల్పనుంది.

12వందల కోట్లతో వెబ్ వెర్క్స్ డేటా సెంటర్

రాష్ట్రంలో ఇప్పటికే 12వందల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న వెబ్ వెర్క్స్ సంస్థ మరో 4వేల కోట్లతో డేటా సెంటర్ల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. 2 వేల కోట్ల రూపాయలతో మల్లాపూర్లోని పరిశ్రమ విస్తరించాలని ప్రముఖ ఫార్మా కంపెనీ ఆరాజెన్ నిర్ణయించింది. 1500 మందికి ఉపాధి లభించనుంది. టాటా సన్స్, గ్లోబల్ హెల్త్ స్ట్రాటజీస్, హెయినెకెన్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చలు జరిపారు.

# బండి సంజయ్ కౌంటర్‌పై మంత్రి పొన్నం ట్వీట్





తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్‌పై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్ చేశారు. అలాగే సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాసారు. దీనిపై మంత్రి ట్వీట్... మీ మొసలి కన్నీరు ఆపి.. ముందు మీ బాధ్యత నెరవేర్చి చేనేత కార్మికుల భారాన్ని తగ్గించాలి.. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని కేంద్రంతో రద్దు చేయించాలి.. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత బోర్డును పునరుద్ధరించాలి.. చేనేత కార్మికుల భీమాను, రాయితీలను తిరిగి ప్రారంభించాలి.. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.. మళ్లా ఆడలేక పాత గజ్జెలు అంటే ఎలా?.. ఎవరి సలహాలు.. అవసరం లేకుండా.. నరులకు నాగరికత నేర్పిన చేనేతను ఆదుకుని తీరుతాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

**బండి సంజయ్ కౌంటర్..** : అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనడం మంచి పద్ధతి కాదని, అక్షింతలు అంటే ఏమిటో మీ కుటుంబ సభ్యులను అడగాలని, వాటి ప్రాముఖ్యత గురించి తెలియకుండా మాట్లాడవద్దన్నారు. రామ మందిర ప్రాణ ప్రతిష్టని రాజకీయం చేయొద్దన్నారు. అక్షింతలను రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు. అక్షింతల గురించి కామెంట్లు చేస్తే వారి ఇంట్లో వాళ్ళు అక్షింతలు వేస్తారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# 2047 వరకు సంపూర్ణ భారత్

● మోడీ నాయకత్వంలో గణనీయ అభివృద్ధి ● సాధారణ పౌరుడు కూడా విమానంలో ప్రయాణం చేయాలి ● భారత్ అతిపెద్ద విమానయాన సంస్థగా మారబోతుంది ● బేగంపేట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం ● కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గురువారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రస్తుతం అమృత కాల్ కు చేరుకున్నాం. 2047 నాటికి ప్రపంచంలోనే సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నా మన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత పదేండ్లుగా ప్రజాస్వామ్యయుతంగా, సుపరిపాలన అందిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకుతీసుకెళ్తున్నారు. నరేంద్ర మోడీ పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2030 నాటికి 3వ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా మోడీజీ పాలన అందిస్తున్నారు. హవాయి జహాజ్ లేదా విమానంలో ప్రయాణించడానికి ' హవాయి చప్పల్ ' (చెప్పులు) ధరించే వ్యక్తిని చూడాలనేది ప్రధాని నరేంద్ర మోదీ కల అని అన్నారు. ప్రధాని మోదీ ఉడాన్ స్కీమ్ తో సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం చేరువయ్యేలా చేశారు. సాధారణ పౌరుడికి కూడా విమాన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రధాని సంకల్పించారు. ఆ దిశగా సరళీకరిస్తున్నారు. ఉడాన్ పథకం కింద 517 మార్గాలు ప్రారంభమయ్యాయి, 9 హెలిపోర్టు 2 వాటర్ ఏరోడ్రోమ్తో సహా 76 విమానాశ్రయాలను కలుపుతూ విమానయాన సేవలు కొనసాగుతున్నాయి. అనేక విమానశ్రయాలను పునరుద్ధరించడంతో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతోంది. ప్రాంతీయ పౌర విమానయాన మార్కెట్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. 2047 నాటికి భారతదేశం అతిపెద్ద విమానయాన మార్కెట్గా అవతరించనుందన్నారు. మూడవ అతిపెద్ద దేశీయ మార్కెట్/ ఏడవ అతిపెద్ద అంతర్జాతీయ మార్కెట్ గా భారత్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద విమానయాన మార్కెట్గా అవతరించిందన్నారు. 2047 నాటికి విమాన యాన రంగం 20 ట్రిలియన్ డాలర్ల వృద్ధిని సాధించే దిశగా ముందు కు వెళ్తున్నాం. పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించాం. ముంబయి, ఢిల్లీలో గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్టులు అందుబాటులోకి తీసుకొచ్చాం. వేగవంతమైన కనెక్టివిటీతో ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నాం. దేశంలో 500 కొత్త ఇండిగో విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చాం. మానవవనరుల కోసం పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ కోర్సులను బోధించ గలిగేటువంటి ఏవియేషన్ స్కూల్ అయిన జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్ ను హైదరాబాద్ లో ప్రారంభించడం జరిగింది. బేగంపేట విమానాశ్రయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 'పౌర విమానయాన పరిశోధనా కేంద్రం రూపుదిద్దుకుంటోంది. దేశంలో అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి చెందేలా నరేంద్ర మోదీ గారు సుపరిపాలన అందిస్తున్నారు.

# దావోస్‌కు సీఎం ఎందుకు వెళ్లినట్లు

● గతంలో కేటీఆర్‌ను విమర్శించిన రేవంత్ ● సీఎంపై మాజీ మంత్రి హరీష్‌రావు సెటైర్లు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః దావోస్‌కు గతంలో మాజీ మంత్రి కేటీఆర్ వెళ్తే సీఎం రేవంత్‌రెడ్డి డబ్బులు దండగ అని విమర్శించారని.. ఇప్పుడు అక్కడకు ఆయన ఎందుకు వెళ్లారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. అదానీ అవినీతి వెనుక ప్రధాని మోదీ ఉన్నాడని రాహుల్ గాంధీ గతంలో అంటే.. ఇప్పుడేమో రేవంత్‌రెడ్డి అతని కోసం పాకులాడుతున్నారని.. ఇద్దరిలో ఎవరు కరెక్టో చెప్పాలని నిలదీశారు. బీజేపీతో కొట్లాడతామని కాంగ్రెస్ నేతలు గతంలో అన్నారని.. ఇప్పుడేమో వారితో కలిసి తిరుగుతున్నారన్నారు. బీజేపీలో బండి సంజయ్, రఘునందన్‌రావు, అరవింద్, ఈటల రాజేందర్ లాంటి నేతలను బీఆర్ఎస్ ఓడించిందని గుర్తుచేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ కృతజ్ఞత సభను గురువారం నిర్వహించారు. ఈ సభలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడుతూ... గజ్వేల్‌లో కేసీఆర్ గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పోయిన యాసంగి కంటే ఈ యాసంగిలో సాగు విస్తీర్ణం తగ్గుతుందన్నారు. రైతులకు భరోసాను ఇచ్చి సాగు విస్తీర్ణం పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు. ఇప్పుడిప్పుడే కేసీఆర్ ఆరోగ్యం కుదుట పడుతుందని. 10, 15 రోజుల్లో ఆయనే గజ్వేల్‌కి వస్తారన్నారు. కర్ణాటకలో ఆరు నెలలైనా అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని, అదే పరిస్థితి త్వరలో తెలంగాణలో కూడా పునరావృతం అవుతుందన్నారు. కొండపొచమ్మ, మల్లన్న సాగర్ నుంచి నీళ్లు విడుదల చేయాలని హరీశ్‌రావు కోరారు.

**కాంగ్రెస్ అభివృద్ధి అంతా కేసులు, కుట్రలు, బెదిరించుడే...**

కాంగ్రెస్ అభివృద్ధి అంతా కేసులు, కుట్రలు, బెదిరించుడు తప్ప ఏం లేదన్నారు. రెండు జాతీయ పార్టీల కుట్రలను ఛేదించి గజ్వేల్ ప్రజలు కేసీఆర్‌ను గెలిపించుకున్నారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నా సమయంలో గజ్వేల్‌లో ఏ పార్టీ వారిపై కేసులు పెట్టలేదు, వేధించలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో హత్య రాజకీయాలు, క్రిమినల్ కేసులు, దండగలు కట్టుడు, పంచాయతీలు లేవని.. పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుడు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. గజ్వేల్‌లో గతంలో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలను వేధించేవారని.. ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు కూడా కాలేదని అంతలోనే బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కేసుల్లో ముందుకు తీసుకు పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే డిసెంబర్ 9వ తేదీన రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారని.. ఇంత వరకు రైతు బంధు వేయలేదని చెప్పారు. రైతు బంధు, నిరుద్యోగ భృతి, 4 వేల పెన్షన్, ఉచిత విద్యుత్, తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి.. ఇంత వరకు ఏ ఒక్కటినీ కూడా అమలు చేయలేదని హరీశ్ తెలిపారు.

# అప్పులు కాదు..ఆస్తులు సృష్టించాం

● కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు ● ఆ రెండు పార్టీలు కలిసే బీఆర్ఎస్‌ను ఓడించాయి ● బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో గురువారం నాడు పాల్గొన్నారు. బీజేపీ నేత బండి సంజయ్ కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు అదానీ దోచిన డబ్బులు ప్రధాని మోదీ, బీజేపీకి వెళతాయని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు దావోస్‌లో అదానీతో సీఎం రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలు చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అధికారంలో లేని సమయంలో అదానీ దేశానికి శత్రువు అయ్యారు. ఇప్పుడు అదే అదానీతో ఎందుకు పనిచేస్తుందో చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. బీజేపీ ఆదేశాలతో అదానీతో రేవంత్ రెడ్డి కలిసి పని చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కేటీఆర్ తెలిపారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా తమ వల్ల కాదని కాంగ్రెస్ పార్టీ చేతులు ఎత్తేసిందని విమర్శించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి గల కారణం చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకోకపోవడం అని కేటీఆర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని శ్రేణులను కేటీఆర్ కోరారు. పార్టీలో అన్నిస్థాయిల్లో కమిటీలను వేస్తామని తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో గెలిచిన సమయంలో పొంగిపోలేదు.. ఓడిపోతే కుంగిపోము అని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్‌ను విచారించిన ఈడీ




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీస్ లావాదేవీల వ్యవహారంలో చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ గురువారం ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ.8 కోట్ల బ్యాంకు లావాదేవీలపై గతంలో తెలంగాణలో పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య రూ.100 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తేలింది.

ఈ వ్యవహారానికి సంబంధించి మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతోంది. ఈ విషయమై నేడు వివేక్ను ప్రశ్నించింది. గత ఏడాది నవంబర్ నెలలో విశాఖ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి కోట్లాది రూపాయలకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

# నేడు, రేపు జాతీయ ఓబీసీ సెమినార్

● కుల గణన, సామాజిక న్యాయంపై చర్చ ● ప్రముఖ విధాన రూపకర్త శ్యాం పిట్రోడా



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ద ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కులగణన, సామాజిక న్యాయం అనే అంశంపై నేడు శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో నేషనల్ సెమినార్ జరగబోతుంది. విద్యావేత్తలను, మేధావులను, రాజకీయ ప్రముఖులను, సామాజిక కార్యకర్తలను ఒక తాటి పైకి తీసుకువచ్చి కులగణనపై ఉన్న అనేక అంశాలను, సందేశాలను చర్చించడం జరుగుతుందని కార్యనిర్వాహకులు జాతీయ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ తెలిపారు. వర్చువల్ మోడ్ లో కూడా జరగబోతున్న ఈ సెమినార్ లో ప్రముఖ విధాన రూపకర్త సాం పిట్రోడా, ద్రావిడ కళగం కార్యదర్శి కే వీరమని, డిఎంకె రాజ్యసభ సభ్యుడు పీ విల్సన్, స్వరాజ అభియాన్ అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ ఈ వెంకటేశు, ఆళ్ల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొంటున్నారని నిర్వాహకులు మరియు జాతీయ కార్యదర్శి ఎన్ సాయికిరణ్ చెప్పారు.



# అయోధ్యకు స్పెషల్ రైళ్లు.. ఎక్కడినుంచంటే

ఢిల్లీ: అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జనవరి 22న జరగనుండగా.. ఆ రోజు తరువాత భక్తుల రద్దీని దృఎష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే శాఖ 200 స్పెషల్ రైళ్లు నడపడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం ఆస్తా పేరుతో ప్రత్యేక రైళ్లు ప్రారంభించనుంది.
దేశంలోని 66 ప్రధాన ప్రాంతాల మీదుగా అయోధ్య వరకు ఇవి నడవనున్నాయి. ఢిల్లీ, అగర్తలా, టిన్సుకియా, బార్మర్, కత్రా, జమ్మూ, నాసిక్, డెహ్రాడూన్, భద్రక్, ఖుర్దా రోడ్, కొట్టాయం, సికింద్రాబాద్, హైదరాబాద్, కాజీపేట నుంచి ఆస్తా రైళ్లు ప్రారంభమవుతాయి. డిమాండ్ను బట్టి రైళ్ల సంఖ్యను పెంచనున్నారు. భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించేందుకు ఒక్కో రైలులో 22 కోచ్లు ఉంటాయి.
ఆస్తా ట్రైన్ టిక్కెట్లను వెబ్సైట్, యాప్లో బుక్ చేసుకోవచ్చు. తమిళనాడులో చెన్నై, సేలం, మధురై సహా 9 స్టేషన్ల నుంచి ఇవి ప్రారంభమవుతాయి.

*మార్గాలివే(అప్ అండ్ డౌన్)*

ఢిల్లీ ఢిల్లీ స్టేషన్ – అయోధ్య, ఆనంద్ విహార్ – అయోధ్య, నిజాముద్దీన్ – అయోధ్య, ఓల్డ్ ఢిల్లీ రైల్వే స్టేషన్ – అయోధ్య ధామ్, మహారాష్ట్ర ముంబయి – అయోధ్య, నాగ్పూర్ – అయోధ్య, పుణె – అయోధ్య, వార్ధా – అయోధ్య, జాల్నా – అయోధ్య, గోవా: ఆస్తా స్పెషల్ ట్రైన్(1), తెలంగాణ , సికింద్రాబాద్ – అయోధ్య, కాజీపేట – అయోధ్య, తమిళనాడు, చెన్నై – అయోధ్య, కోయంబత్తూర్ – అయోధ్య, మధురై – అయోధ్య, సాలెం – అయోధ్య, జమ్మూ కశ్మీర్, జమ్మూ – అయోధ్య

# ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై ఈసీ కొరడా

● అన్నమయ్య జిల్లా కలెక్టర్పై ఈసీ వేటు ● ఓటర్ల జాబితాలో అక్రమాలకు బాధ్యుడ్ని చేస్తూ ఈసీ నిర్ణయం ● ఓటర్ల జాబితాలో అక్రమాలను ఉపేక్షించడం ఓ కారణం ● డిజిటల్ లాగిన్ దుర్వినియోగం కావడం మరో కారణం ● తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలో 30 వేలపైగా నకిలీ ఓటర్ల నమోదుకు అవకాశం




అమరావతి.... ఊహించినట్టే ఎన్నికల సంఘం క్రమశిక్షణా చర్యలు ప్రారంభించింది. అన్నమయ్య జిల్లా కలెక్టర్పై మొదటి వేటు పడింది. ఓటర్ల జాబితాలో అక్రమాలను ఉపేక్షించడం, కలెక్టర్ స్వాధీనంలో ఉండాల్సిన డిజిటల్ లాగిన్ దుర్వినియోగం కావడం వంటి ఫిర్యాదుల నేపథ్యంలో ఐఏఎస్పై చర్యలకు ఉపక్రమించింది. ఏపీలో ఎన్నికల సంఘం ఆదేశాలకు విరుద్ధంగా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై ఈసీ చర్యలకు ఉపక్రమించింది. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల కమిషన్ ఆలస్యంగా చర్యలు చేపట్టింది. అప్పట్లో తిరుపతి ఆర్వోగా పనిచేసిన ప్రస్తుత అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశా ఐఏఎస్ పై సస్పెన్షన్ వేటు వేసింది.
గిరీషా లాగిన్ నుంచి 30 వేలకు పైగా నకిలీ ఓటర్ కార్డులు సృష్టించినట్లు గుర్తించిన ఎన్నికల కమిషన్ గుర్తించింది. తిరుపతి ఉప ఎన్నికల సమయంలో నగరపాలక సంస్థ కమిషనర్ గా ఉన్న గిరీషా తన లాగిన్ ఐడి, పాస్వర్డ్ను సిబ్బందికి ఇచ్చేయడంతో ఈ అక్రమాలు జరిగాయని ఈసీ గుర్తించింది.
ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓ పక్షానికి కొమ్ముగాయకుండా నిష్పాక్షపతంగా వ్యవహరించాలన్న ఈసీ ఆదేశాలను ఉల్లంఘించిన ఐఏఎస్పై వేటు పడింది. తొలి వికెట్గా అన్న మయ్య జిల్లా కలెక్టర్ గిరీషాపై వేటు పడింది. తిరుపతి మున్సిపల్ కమిషనర్గా ఉన్న సమయంలో తన లాగిన్, పాస్ వర్డ్ను వైసీపీకి చెందిన వ్యక్తులకు అప్పగించారనే ఆరోపణలు ఉన్నాయి.
తిరుపతి ఉప ఎన్నికలో గిరిషా రిటర్నింగ్ అధికారి (ఆర్వో)గా ఉన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆయన లాగిన్ ద్వారా 30 వేల ఎపిక్ ఓటర్ ఐడీ కార్డులు డౌన్లోడ్ చేసి, వాటి ద్వారా దొంగ ఓటర్ కార్డులను సృష్టించారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు రావడంతో ఈసీ ఆయనపై నిఘా పెట్టింది. ఆయన లాగిన్ నుంచి ఎన్ని వేల కార్డులు డౌన్లోడ్ చేశారు.. ఏయే పేర్లు మార్చారు. ఎన్నిసార్లు లాగిన్ అయ్యారో డేటా మొత్తం సేకరించింది. జనవరి 9, 10వ తేదీల్లో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావే శంలో ఈ విషయాన్ని సీఈసీ బయటపెట్టారు. గిరిషా లాగిన్ నుంచి వేల ఐడీలు ఎందుకు డౌన్లోడ్ అయ్యాయని అందరి ముందు ప్రశ్నించారు. దీనిపై తనకు తెలియదని సమాధానం ఇచ్చినా ఈసీ సంతృప్తి చెందలేదు.
ఈసీ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పలేకపోయారు. ఈసీ లాగిన్ మీ వద్దనే ఉందా లేదా.. ఎన్నికల సంఘం నిలదీశారు. లాగిన్ నుంచి 30 వేల మందికి సంబంధించిన కార్డులు డౌన్లోడ్ చేసిన విషయం మీకు తెలుసా అని ప్రశ్నించడంతో ఆయన మౌనం వహించారు. ఆ కార్డుల ఆధారంగా అనేక దొంగ ఓటర్ కార్డు లను సృష్టించారని ఈసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏదైనా పార్టీ పక్షపాతం ఉంటే వెంటనే విధుల్లో నుంచి తప్పుకోవాలని హెచ్చరించింది. ఏదైనా ఉంటే ఎన్నికల తర్వాత చూసుకోవాలని, ఇప్పుడు మాత్రం తమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని స్పష్టం చేసింది. సమావేశం తర్వాత గిరీషాపై ఈసీ వేటు వస్తుందని అందరూ భావించారు. అనుకున్నట్లుగానే ఈసీ ఆయన్ను సస్పెండ్ చేసింది. ఈ సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కి ముఖేష్ కుమార్ మీనాకు పంపారు.
ప్రస్తుతం గిరీషా మూడు రోజుల నుంచి సెలవులో ఉన్నారు. గురువారం ఉదయం విధుల్లో చేరాల్సి ఉండగా ఈసీ సస్పెండ్ చేసింది. ప్రభుత్వం ఆయన స్థానంలో కొత్త కలెక్టర్ను నియమించాల్సి ఉంటుంది. మరికొందరి ఐఏఎస్, ఐపీఎస్లపై కూడా ఈసీ చర్యలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా రాయలసీమ జిల్లాలకు చెందిన నలుగురైదుగురు అధికారుల వివరణల ఆధారంగా ఈసీ వేటు పడుతుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాతో పాటు చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించిన అధికారులపై ఈసీ చర్యలు ఉంటాయని భావిస్తున్నారు.

# టీడీపీ-జనసేన అన్స్టాపబుల్



● ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ ● జగన్ ఒక రాజకీయ వ్యాపారి ● వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు ● గుడివాడలో వైసీపీ గంజాయి మొక్కలను ఏరేస్తాం ● అది భూ రక్షణ చట్టం కాదు..భూ భక్షణ చట్టం ● పేదల ప్రభుత్వం కాదిది..పేదల రక్తం తాగే ప్రభుత్వం ● పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు ● సీఎం తన సొంత చెల్లితో పాటు సీబీఐపైనా కేసులు పెట్టించారు ● కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు

గుడివాడ, నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ ఒక రాజకీయ వ్యాపారి, అధికారం అంటే ఆయనకు దోపిడీ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని ధ్వజమెత్తారు. గుడివాడలో వైసీపీ గంజాయి మొక్కలను ఏరేస్తామన్న ఆయన బూతుల సామ్రాట్ను సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గుడివాడ అంటే మహానుభావులు పుట్టినగడ్డ. ఆత్మగౌరవం నినాదంతో తెలుగువారి సత్తా చాటిన గడ్డ ఇది. ఎన్టీఆర్ అంటే తెలుగు పౌరుషం, ఆత్మగౌరవం, సంక్షేమం. గుడివాడ నుంచే ఎన్టీఆర్ తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ తెలుగుదేశం. తెదేపా-జనసేన గెలుపు అన్స్టాపబుల్. బ్రిటిష్ వాళ్లు వ్యాపారం పేరుతో అడుగుపెట్టి రాజ్యాధికారం చేపట్టారు. ఆ తర్వాత దేశంలోని సంపదంతా కొల్లగొట్టారు. అదే మాదిరిగా జగన్ సొంత వ్యాపార సంస్థ పెట్టి ఎక్కడికక్కడ సంపదంతా దోచేస్తున్నారు. ఇసుక, మద్యం, భూ కుంభకోణాలు, సెటిల్ మెంట్లు, ఎక్కడ చూసినా దోపిడీలే. ఇవన్నీ చాలవన్నట్లు కొత్తగా ఒక చట్టం తీసుకొస్తున్నారు. అది భూ రక్షణ చట్టం కాదు..భూ భక్షణ చట్టం. ఇది అమల్లోకి వస్తే రాబోయే రోజుల్లో ప్రజల ఆస్తులన్నీ కొట్టేస్తారు. ఇవాళ ఓట్ల దొంగలు పడ్డారు.. భవిష్యత్తులో భూముల దొంగలు పడతారు. తెదేపా అధికారంలోకి వచ్చాక భూ రక్షణ చట్టం రద్దు చేస్తాం. పేదల ప్రభుత్వం కాదిది..పేదల రక్తం తాగే ప్రభుత్వం. ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైంది? ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా ప్రకటించారా? జాబు రావాలంటే టీడీపీ జనసేన ప్రభుత్వం రావాలి. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇస్తున్నా. సీఎం తన సొంత చెల్లితో పాటు సీబీఐపైనా కేసులు పెట్టించారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓట్లు అడగబోనని చెప్పారు..చేశారా? అని ప్రశ్నించారు. జగన్ మీ బిడ్డ కాదని, రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. తప్పుడు, చీకటి జీవోలను వెబ్సైట్లో దాచి పెట్టారు. పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదని చంద్రబాబు అన్నారు.
వై కాన్ట్ పులివెందుల నినాదంతో ముందుకెళదాం : టీడీపీ-జనసేన అన్స్టాపబుల్.. ఎదురొస్తే తొక్కుకుంటూ పోయే పార్టీ టీడీపీ అని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుడివాడలో నిర్వహించిన 'రా కదలిరా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వంపై, వైసీపీ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ మీ బిడ్డ కాదు..రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. ముఖ్యమంత్రి తన సొంత చెల్లితో పాటు పలువురిపై కేసులు పెట్టారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ అన్నారని.. డీఎస్సీ అన్నారని..అవి ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించే బాధ్యతను టీడీపీ తీసుకుంటుందన్నారు. మహానుభావులు పుట్టిన గడ్డ కృష్ణా జిల్లా అన్నారు.
వై కాన్ట్ పులివెందుల? : జగన్ పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. కానీ పది రూపాయలను వంద.. వందను వేయి... వేయిని పదివేలు చేసి సంపదను సృష్టించిన పార్టీ టీడీపీ అన్నారు. వారు 175 సీట్లు గెలుస్తామని చెబుతున్నారని.. కానీ గెలవరన్నారు. మన నినాదం ఇప్పుడు 'వై కాన్ట్ పులివెందుల' అన్నారు. అసలు వైసీపీకి ఎందుకు ఓటు వేయాలి? ప్రశ్నించారు. బాబాయ్ని చంపినందుకా? రాష్ట్రాన్ని నాశనం చేసినందుకా? ఎందుకు ఓటు వేయాలన్నారు. 83 రోజుల తర్వాత జగన్ పార్టీ ఇంటికే అన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన అరిష్టం జగన్ పార్టీ అన్నారు. అంగన్ వాడి టీచర్లు రోడ్డు మీద ఉంటే కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.
నా వద్ద ఓనమాలు నేర్చుకొని నాకే పాఠాలు : టిడ్కో ఇళ్లను మనం కట్టించామని, కానీ వారు క్రెడిట్ తీసుకుంటున్నారన్నారు. ఎవరికో పుట్టిన బిడ్డకు పేరు పెడితే సరిపోతుందా? అని చురక అంటించారు. టిడ్కో ఇళ్లు కట్టింది మనమేనని.. ఈ ఇళ్లను 90 శాతం మనమే పూర్తి చేశామని... కానీ వారు కనీసం పది శాతం పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అలాంటి వారు మూడు రాజధానులు కడతారా? అని మండిపడ్డారు. మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు తొందరలో భూస్థాపితం చేస్తారని వైసీపీని ఉద్దేశించి అన్నారు. వైసీపీ నేతల నోరు మురికి కాలువ అని, నా వద్ద ఓనమాలు నేర్చుకొని నాకే పాఠాలు చెప్పే పరిస్థితికి వచ్చారని మండిపడ్డారు.
నోరు పారేసుకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు : మీకు నోరు ఉందని పారేసుకుంటే భవిష్యత్తులో అందుకు పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నానని కొడాలి నానికి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. జనసేన, టీడీపీ కార్యకర్తలకు పిలుపునిస్తున్నానని, అహంభావంతో విర్రవీగే వ్యక్తులను చిత్తుచిత్తుగా ఓడించడం మాత్రమే కాదని, కాలగర్భంలో కలిసేలా చేయాలని పిలుపునిస్తున్నానని అన్నారు. తమ పోరాటం పవన్ కోసమో, తన కోసమో కాదని, ప్రజాహితం కోసమే అన్నారు. భావితరాల కోసం..రా కదలిరా అంటూ పిలుపునిచ్చారు. తన ఈ పిలుపు ప్రభంజనంగా మారాలని కోరుకుంటున్నానని అన్నారు.
బూతుల మంత్రి.. నీతుల మంత్రి : ఇక్కడ (గుడివాడ)లో ఓ బూతుల మంత్రి అంటే బందర్లో నీతుల మంత్రి ఉన్నాడని చురక అంటించారు. ఏమి కాంబినేషన్..బ్రహ్మాండమైన కాంబినేషన్ అని ఎద్దేవా చేశారు. పవన్ను తిట్టేందుకే ఆయనకు మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు. వైసీపీ నేతలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎక్కడ చూసినా భూకబ్జాలే అన్నారు. బందర్ పోర్టు ఎప్పుడో పూర్తి కావాల్సిందని, కానీ వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. టీడీపీ ఉంటే ఇప్పటికే పూర్తి చేసేవాళ్లమన్నారు. మరో పక్క జోగి ఉన్నాడని, ఆయన నిన్నటి దాకా పెడనను పీడించిన రోగి అని దుయ్యబట్టారు. ఇప్పుడు ఈ చెత్తను పక్కన పడేశారని వ్యాఖ్యానించారు. తన ఇంటిపై దాడి చేస్తే ఇతనికి మంత్రి పదవి వచ్చిందన్నారు. ఇప్పుడు పెడనలో ఇతని సీటు చిరిగిపోయిందన్నారు. మరో పక్క గన్నవరం. ఆయన పేరు చెప్పడం కూడా తనకు ఇష్టం లేదన,. తనది ఆయన స్థాయి కాదన్నారు. వీళ్లను పెంచి పోషించింది తానేనని, వీరంతా గంజాయి మొక్కలను ఇప్పుడు తెలుసుకున్నానని వాపోయారు. తనను వీళ్ళు ఎంతగా తిడుతున్నా నన్ను నమ్ముకున్న 5 కోట్ల ప్రజల కోసం పడుతున్నానన్నారు. లేకుంటే వీరంతా తనకు లెక్క కాదన్నారు. పామర్రులో అనిల్ అభివృద్ధి సున్నా. దోపిడీ మిన్న అని విమర్శించారు. పేరు చెప్పను. కానీ అవనిగడ్డకు పట్టిన అవినీతి గడ్డ ఓ ఎమ్మెల్యే అని విమర్శించారు. మురికి కాలువ మరమ్మత్తులలో కూడా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇక్కడి ఏడుగురు ఎమ్మెల్యేలను ఇంటికి పంపించాల్సి ఉందన్నారు. జనసేన, టీడీపీ రెండు పార్టీలు కలిసి మొత్తం మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపునివ్వడానికే మీ వద్దకు వచ్చానని ప్రజలను ఉద్దేశించి అన్నారు.
టీడీపీ-జనసేన గాలి వీస్తోంది : తనకు ఏమాత్రం అనుమానం లేదని... రాష్ట్రం మొత్తం టీడీపీ, జనసేన గాలి వీస్తోందన్నారు. ఈ గాలి సునామీలా మారి.. ఆ సునామిలో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందన్నారు. వైసీపీ ఓటమి ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతల గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరుగెడుతున్నాయని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన తడాఖాను చూపిస్తామన్నారు. అయితే ఈ రోజు నుంచి 83 రోజులు ప్రతి కార్యకర్త విశ్రమించకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గెలుస్తామనే ధీమాతో లేదా ప్రజలు మనతోనే ఉన్నారనే ఆలోచన ఉంటే సరిపోదని, 83 రోజులు పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ ఎక్కి టీడీపీ, జనసేన జెండాలు పట్టుకొని ఇల్లిల్లు తిరగాలని సూచించారు. ఆ తర్వాత కార్యకర్తలను గౌరవించే బాధ్యత మాది అన్నారు. 'గుడివాడ సభ ద్వారా రాష్ట్రంలో ఉండే ప్రజలకు పిలుపునిస్తున్నానని...రా కదలిరా.. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుందాం.. రాతి యుగం పోవాలి.. స్వర్ణ యుగం రావాలి.. రా కదలిరా' అని ముగించారు.

# వ్యూహాత్మకంగా కమలం పార్టీ అడుగులు

● బలమైన అభ్యర్థిగా బరిలోకి దిగనున్న వీరేందర్ గౌడ్ ● హైకమాండ్ సంకేతాలు ● మల్కాజ్గిరి లోక్సభ స్థానం కైవసానికి ఇప్పటి నుంచే యత్నాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :రానున్న పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి .ఇప్పటికే భారతీయ జనతా పార్టీతో పాటు కాంగ్రెస్ పార్టీ ,భారత రాష్ట్ర సమితి కూడా ఆ దిశగా తీవ్రస్థాయిలో కసరత్తు ప్రారంభించాయి. ముమ్మరంగా కసరత్తులు సైతం నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతకాలం ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి లోక్ సభ స్థానంపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దృఎష్టి సారించింది. ఆ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు వ్యూహాలు పన్నుతోంది. అక్కడ నుంచి బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అన్ని హంగులు కలిగిన మాజీ హోం మంత్రి తూళ్ళ దేవేందర్ గౌడ్ కుమారుడు మరియు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ ను మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దించే దిశగా కసరత్తు చేస్తున్నది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పది స్థానాలకు తగ్గకుండా గెలుచుకోవాలనే దిశగా బిజెపి అధిష్టానం రాష్ట్ర కమిటీకి టార్గెట్ ను విధించింది. కేంద్ర కమిటీ తో పాటు రాష్ట్ర కమిటీ కూడా మల్కాజిగిరి స్థానం నుంచి వీరేందర్ గౌడ్ ను రంగంలోకి దింపే దిశగా సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. ఇప్పటికే చేవెళ్ల లోక్ సభ స్థానం నుంచి మరియు ఉప్పల్ అసెంబ్లీ స్థానం నుంచి సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి అనుభవం గడిచిన వీరేందర్ గౌడ్ , మరోవైపు రాష్ట్ర స్థాయిలో కూడా అధికార ప్రతినిధి హోదాలో సేవలు అందిస్తున్నారు. ఈ సారి ఆయన చేవెళ్ల నుంచి వీరేందర్ గౌడ్ బరిలోకి దిగుతారని భావించారు .కానీ అక్కడ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేసే అవకాశాలు సుస్పష్టం కావడంతో మల్కాజిగిరి నుంచి బలమైన అభ్యర్థిగా వీరేందర్ గౌడ్ ను పోటీ చేయించాలని కేంద్ర నాయకత్వం దాదాపుగా ఒక నిర్ణయానికి రావడం జరిగింది. రాష్ట్ర హోం మంత్రిగా , ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తిరుగులేని నాయకునిగా పేరు సంపాదించిన దేవేందర్ గౌడ్ ప్రాబల్యం మల్కాజి గిరి లోక్ సభ నియోజకవర్గం పరిధిలో అధికంగా ఉంది. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గం అయిన ఉమ్మడి మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దేవేందర్ గౌడ్ మూడు సార్లు రికార్డు స్థాయిలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు .మంత్రి పదవులు సైతం నిర్వహించారు. అడుగడుగునా అభివృఎద్ధి ,సంక్షేమ కార్యక్రమాలలో ఇప్పటికీ మల్కాజి గిరి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో దేవేందర్ గౌడ్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. దేవేందర్ గౌడ్ వారసుడిగా వీరేందర్ గౌడ్ అరంగేట్రం చేసిన నేపద్యంలో మల్కాజి గిరి నుంచి కేంద్ర నాయకత్వం ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపిన పక్షంలో సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు దేవేందర్ గౌడ్ సైతం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే తండ్రి మద్దతు కూడా ఉండడంతో వీరేందర్ గౌడ్ ను పోటీలోకి దింపేందుకు భారతీయ జనతా పార్టీ హైకమాండ్ సుముఖతతో ఉంది. పదవిలో ఉన్నప్పటికీ, లేనప్పటికీ వీరేందర్ గౌడ్ మల్కాజి గిరి లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని ప్రజలతో మమేకమయ్యారు.ఈ మేరకు లెక్కకు మిక్కిలి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వ్యయప్రయాసలకోర్చి ప్రజల అభివృఎద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. విద్యాధికుడైన వీరేందర్ గౌడ్ యువకుడు , ఉత్సాహవంతుడే కాకుండా బలమైన సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా ప్లస్ పాయింట్ గా మారింది మారింది. అందువల్లనే వివిధ కోణాలలో స్పృఎశించి కసరత్తు చేసిన భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఎట్టకేలకు వీరేందర్ గౌడ్ వైపు మొగ్గు చూపింది. ఆ దిశగా ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్టు కూడా తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రేవంత్ రెడ్డి 9ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఆ స్థానం ఖాళీగా ఉంది. దీంతో బిజెపి క్షేత్రస్థాయిలో ముమ్మరంగా అంతర్గత ప్రచారాన్ని సైతం నిర్వహిస్తోంది. మరోవైపు ఇంతకాలం సిట్టింగ్ స్థానం కావడంతో కాంగ్రెస్ కూడా ఈ స్థానంపై కన్నేసింది. ఫలితంగా మల్కాజి గిరి లోక్ సభ స్థానం సంకుల సమరాన్ని తలపింప చేయనున్నది. భారత రాష్ట్ర సమితి పార్టీ కూడా మల్కాజి గిరిని కైవసం చేసుకోవాలనే దిశగా కసరత్తు చేస్తోంది. బలమైన అభ్యర్థిని 8రంగంలోకి దింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే కాంగ్రెస్ మరియు బి.ఆర్. ఎస్ నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు రంగంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# ఇరాన్పై పాకిస్థాన్ ప్రతీకార దాడి!

క్షిపణి దాడులకు ప్రతిగా ఈ చర్య



ఇస్లామాబాద్: బలూచిస్థాన్లో ఇరాన్ చేసిన దాడులకు తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన పాకిస్థాన్ .. 24 గంటల్లోనే ఆ దిశగా చర్యలు తీసుకుంది. ఇరాన్లోని సియెస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు గురువారం పాక్ విదేశాంగ శాఖ ప్రకటించింది. ఏ సంస్థకు చెందిన స్థావరాలపై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. కానీ, బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బలూచిస్థాన్లోని జైష్ అల్ అదిల్ మిలిటెంటు గ్రూపునకు చెందిన రెండు స్థావరాలపై ఇరాన్ దాడి చేసిన ఒక రోజు వ్యవధిలోనే పాక్ ప్రతిస్పందించడం గమనార్హం.
ఇరాన్ సియెస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్లోని ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో సైనిక దాడులు చేశాం. మార్గ్ బర్ సర్మచార్ పేరిట నిర్వహించిన ఈ ఆపరేషన్లో పలువురు ఉగ్రవాదులు మృఎతిచెందారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ సార్వభౌమత్వాన్ని పాక్ సంపూర్ణంగా గౌరవిస్తుంది. కేవలం మా దేశ భద్రతను దృఎష్టిలో ఉంచుకొనే ఈ దాడులు చేయాల్సి వచ్చింది. పాక్ సార్వభౌమత్వాన్ని సవాల్ చేసే ఏ చర్యనూ ఉపేక్షించబోం. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రతిస్పందించే హక్కును మాత్రమే వినియోగించుకున్నాం. ఇరాన్ మా సోదర దేశం. ఇరాన్ ప్రజల పట్ల పాకిస్థానీలకు ఎంతో గౌరవం ఉంది. ఉగ్రవాద ముప్పుతో సహా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోవడంలో సంప్రదింపులు, చర్చలకు ఉన్న ప్రాముఖ్యతను మేం ఎప్పుడూ చెబుతూ ఉంటాం. తద్వారా ఉమ్మడి పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నిస్తుంటాం అని పాక్ విదేశాంగ శాఖ తెలిపింది.మా దేశ మూలాలున్న ఉగ్రవాదులు వారి భూభాగాన్ని స్థావరంగా చేసుకొని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని ఇరాన్ను కొన్నేళ్లుగా హెచ్చరిస్తున్నట్లు పాక్ తెలిపింది. ఆధారాలను కూడా ఇచ్చినట్లు పేర్కొంది. ఇరాన్ మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. ఫలితంగా ముష్కరులు పాకిస్థాన్లో రక్తపాతానికి కారణమవుతున్నారని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పక్కా ఇంటెలిజెన్స్ సమాచారంతో దాడులు చేశామని సమర్థించుకుంది.పాక్ దాడిలో నలుగురు పిల్లలు, ముగ్గురు మహిళలు మరణించినట్లు సియెస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ తెలిపారు. వారెవరూ ఇరాన్ పౌరులు కాదని వెల్లడించారు. పాక్ దాడికి సంబంధించినవిగా పేర్కొంటూ సామాజిక మాధ్యమాల్లో పలు ఫొటోలు, వీడియోలు వైరలవుతున్నాయి. వాటిని ధ్రువీకరించడానికి ఎలాంటి ఆధారాలు లేవు.బలూచిస్థాన్లో మంగళవారం ఇరాన్ చేసిన దాడిని తమ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఉల్లంఘన చర్యగా అభివర్ణించిన పాక్ తీవ్ర పరిణామాలుంటాయని బుధవారం హెచ్చరించింది. ఇరాన్ విదేశాంగశాఖలోని సీనియర్ అధికారులకు దీనిపై నిరసన తెలియజేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో స్పందించడానికి ఎన్నో మార్గాలుండగా దాడులను ఎంచుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ఇరాన్ నుంచి తమ రాయబారిని వెనక్కి పిలిపిస్తోంది. ప్రస్తుతం స్వదేశంలో ఉన్న ఇరాన్ రాయబారిని పాక్కు ఇప్పుడే రావొద్దని సూచించింది. దీంతోపాటు భవిష్యత్తులో జరగబోయే అన్ని ద్వైపాక్షిక పర్యటనలను ఉపసంహరించుకుంది.
పాకిస్థాన్లోని జైష్ అల్ అదిల్ మిలిటెంట్ స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేయడంపై భారత్ సున్నితంగా స్పందించింది. దేశాలు ఆత్మ రక్షణ కోసం చేపట్టే చర్యలను అర్థం చేసుకుంటామని పేర్కొంది. అది ఇరాన్, పాకిస్థాన్ దేశాల మధ్య వ్యవహారమని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ బుధవారం దిల్లీలో స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో రాజీపడేది లేదని పేర్కొన్నారు.

# రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎక్స్ (ట్విటర్) వేదికగా ఆయనను స్మరించుకున్నారు. ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు. కృఎషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక ఎన్టీఆర్. తెలుగునాట నిరుపేదకు రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన వెలుగు ఆయన. పేదరికం లేని, కులమతాలకు అతీతమైన సమ సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలి. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. రామరాజ్య స్థాపనకు మనందరం కదలాలి. అందుకే తెలుగుదేశం పిలుస్తోంది.. రా.. కదలిరా అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా.. నేను రా... కదలిరా అని పిలుపునిచ్చాను. తెలుగు ప్రజలారా! రండి.. ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్కు అసలైన నివాళి అర్పించుదాం అని పిలుపునిచ్చారు.
కారణ జన్ముడికి జోహార్లు : తెలుగుజాతి ఖ్యాతి, మహానాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా. కోట్లాది హృఎదయాల్లో కొలువైన కారణ జన్ముడికి జోహార్లు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్కి నివాళులు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రముఖ రాజకీయ నాయకులు గంగవరపు మురళి ఆధ్వర్యంలో సితార సెంటర్ సమీపంలో 45 వ డివిజనులో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ నిలువెత్తు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అమలు తీరును నెమరు వేసుకున్నారు.

# ఎవ్వరికి దక్కని గౌరవం
## నందమూరి తారక రామారావు సొంతం



నందమూరి తారక రామారావు గారి 28వ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్ ఎన్టీఆర్ గారి విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు నందమూరి మోహన్ కృష్ణ గారు, నందమూరి మోహన రూపా గారు మరియు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రెటరీ టి. ప్రసన్న కుమార్ గారు, ఎఫ్ ఎన్ సి సి సెక్రటరీ మోహన్ ముళ్ళపూడి గారు మరియు ఎక్స్ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ గారు ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నందమూరి మోహన్కృష్ణ మాట్లాడుతూ : మరణం లేని తెలుగు జాతి గౌరవం మా నాన్నగారు నందమూరి తారక రామారావు గారు భౌతికంగా మా నుండి దూరమై 28 ఏళ్లు గడిచిన మనసా – ఆలోచనల్లోనూ, వాచా – మా మాటల్లోనూ, కర్మణా – మా చేతల్లోనూ మాతోనే ఉండి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు పెను సంచలనం. సినిమాల్లో గాని, రాజకీయాల్లో గాని ఎన్టీఆర్ అనే పేరు చెరగని ముద్ర వేసుకుంది. సినిమాల్లో ఆయన వేయని పాత్ర అంటూ ఏదీ లేదు. కథానాయకుడు గానే కాకుండా ప్రతి నాయకుడు పాత్రల్లో కూడా నటించి మెప్పించిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. భగవంతుడిగా ఉన్నత క్యారెక్టర్లు నటించారు డీ గ్లామరైజ్డ్ రోల్ కుష్టు వ్యాధి వచ్చిన వ్యక్తిగా రాజు పేదలో నటించారు. రాజకీయాల్లోపరంగా కూడా పెను మార్పులు తీసుకొచ్చారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల వ్యవధిలోనే ప్రభుత్వాన్ని స్థాపించారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ గారె ఆద్యుడు. ఆయన ఎప్పుడూ అందరివాడే. అన్ని పార్టీలు కూడా ఆయన పేరుని ఆయన సంక్షేమ పథకాలను వాడుకుంటున్నాయి. ఆయన ఎప్పుడూ అజాతశత్రువే. దైవం మనుష్య రూపేనా అన్నట్టు ఎన్టీఆర్ గారు మనుషులలో దైవం. ఆయనకు నివాళులర్పించడానికి ఇక్కడ విచ్చేసినటువంటి కాజా సూర్యనారాయణ గారికి, మాగంటి గోపీనాథ్ గారికి, భాస్కర్ నాయుడు గారికి మరియు తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ గారికి కృతజ్ఞతలు అన్నారు.

# లోకల్ నుంచి గ్లోబల్ వరకు
## నిర్మాత బుర్ర ప్రశాంత్ గౌడ్



కార్పొరేట్ కంపెనీలో మ్యానేజ్ మెంట్ ట్రైనీ స్థాయి నుంచి కంపెనీ డైరెక్టర్ స్థాయికి ఎదిగి, ఆ తరువాత ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్గా, ఎగ్జిబీటర్గా, ప్రొడ్యూసర్ స్థాయికి చేరుకున్న అలుపెరగని వ్యక్తి బుర్ర ప్రశాంత్ గౌడ్. అంతటితో ఆయన ప్రయాణం ఆగలేదు. ఎంచుకున్న రంగంలో విజయం అందుకొని సంబరాలు చేసుకునే వారిని చూసుంటాము, కానీ ప్రశాంత్ గౌడ్ ఒక రంగంలో సక్సెస్ కొట్టి, మరో రంగాన్ని ఎంచుకొని అందులోనూ విజయం వైపు నడిచే దిశాలి. స్వయంకృషితో ఒక్కొక్కటి సాధిస్తూ నేడు ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపార, వాణిజ్య రంగాలను విస్తరింపచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీఏ గోల్డ్ మెడలిస్ట్ అయిన బుర్ర ప్రశాంత్ గౌడ్, మ్యానేజ్ మెంట్ ట్రైనీ స్థాయి అనే చిన్న ఉద్యోగం నుంచి ప్రపంచ దేశాల్లో వ్యాపారం చేసే స్థాయికి ఎలా ఎదిగారు అని ఆయన్ను ఎవరన్నా అడిగితే.. నిరంతరం సమాజానికి ఏదో చేయలన్న తపన తనను ముందుకు నడిపిస్తుంది అని అంటున్నారు. బుర్ర ప్రశాంత్గౌడ్ దాదాపు 14 సంవత్సరాలుగా తెలుగుపరిశ్రమలో ఎనలేని సేవలందిస్తున్నారు. చిన్న సినిమాలను నిర్మించే నిర్మాతాలను ఒకే ఒక దిక్కు ప్రశాంత్ గౌడ్. ఆయన డిస్ట్రిబ్యూటర్గా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే నిర్మాతగా మారారు. సార్థక మూవీస్ పతాకాన్ని స్థాపించి ఇప్పటి వరకు 14 చిత్రాలను నిర్మించారు. ఇప్పుడు అంతా పాన్ ఇండియా సినిమాలు నిర్మిస్తున్నారు కానీ ప్రశాంత్ గౌడ్ 12 సంవత్సరాల క్రితమే పూంక్2 అనే చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్ లో నిర్మించారు. దాదావు 100 పైగా సినిమాలకు డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరించారు. ఎన్నో సినిమాలకు ఫైనాన్సర్గా చేశారు. మంచి సినిమాలను ప్రేక్షకులకు అందించాలనే సదుద్దేశంతో ఇతర భాషా చిత్రాలను తెలుగులో డబ్బింగ్ చేశారు. అలాగే థియేటర్లు దొరకక ఇబ్బంది పడే నిర్మాతలకు ఆయనే వెన్నంటి ఉండీ.. తనకున్న ఎగ్జిబ్యూటర్స్, డిస్ట్రిబ్యూటర్ల పరిచయంతో స్క్రీన్స్ లీజ్ తీసుకొని నిర్మాతలను ఆదుకున్న మనసున్న మనిషి. అందుకే ఆయనంటే పరిశ్రమలో అందరకి మంచి గౌరవము. అలాగే అన్ని ఏరియాల్లో ఆయనకు థియేటర్ల యాజమాన్యంతో పరిచయం ఉంది. దేశవ్యాప్తంగా సినిమా డిస్ట్రిబ్యూషన్లో మంచి నెట్ వర్క్ ఉంది. అలాగే హైదరాబాదులో 11 థియేటర్లు, నైజాం ఏరియాలో 20 థియేటర్లు ఆయన చేతుల్లో ఉన్నాయి.

# భామాకలాపం 2..
## ఆకట్టుకుంటోన్న ఫస్ట్ గ్లింప్స్



వన్ అండ్ ఓన్లీ 100 % తెలుగు ఓటీటీ మాధ్యమంగా ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఆహా ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలతో వినోదాన్ని పంచుతోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ నెంబర్ వన్ లోకల్ ఓటీటీ మాధ్యమంలో ఒరిజినల్ భామాకలాపం ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన స్నీక్ పీక్ను మేకర్స్ అందించారు. ప్రియమణి, శరణ్య సస్పెన్స్ డైలాగ్స్ ప్రేక్షకుల్లో భామాకలాపం 2పై ఆసక్తిని పెంచింది. అనుపమ పాత్రలో ప్రియమణి అమాయక ఇల్లాలుగా మెప్పించనుంది. శరణ్య పాత్రధారితో కలిసి సాహసంగా దోపిడీని ఎలా చేసిందనేది దాన్ని భామాకలాపం2లో ఆసక్తికరంగా చూపించబోతున్నారనేది అర్థమవుతుంది. అసలు ప్రియమణి పాత్రకు దోపిడీకి సంబంధమేంటనే ఆసక్తిని ప్రేక్షకుల్లో మరింతగా పెంచారు. విజనరీ డైరెక్టర్ అభిమన్యు తాడిమేటి తెరకెక్కించిన భామాకలాపం ఫిబ్రవరి 11న 2022లో విడుదలై అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

# అయోధ్యకు రండి





అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు సమయం దగ్గరపడుతున్నది. మరో వైపు ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ వేడుక కోసం ఆలయంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మరో వైపు ప్రముఖులకు ట్రస్టు ఆహ్వానాలు పలుకుతున్నది. దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు 54 దేశాల నుంచి వంద మంది ప్రతినిధులు సైతం రామ్లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, మారిషస్తో సహా అనేక యూరోపియన్, ఆఫ్రికన్, బౌద్ధ సంప్రదాయ దేశాలకు సైతం ఆహ్వానాలు పంపింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సంఘ్ పరివార్, వీహెచ్పీ అంతర్జాతీయ శాఖల ప్రముఖులు సైతం రానున్నారు.

రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్ల సమన్వయంతో జనవరి 22న జరిగే ఈ మహత్తర కార్యక్రమాన్ని చరిత్రలో రికార్డు చేసేందుకు సన్నాహాలు చేసింది. దీపోత్సవ్ తరహాలో ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా విదేశీ అతిథులను ఆహ్వానించారు. వీటిలో కొన్ని దేశాల దౌత్యవేత్తలు సైతం





ఉన్నారు. బాలీవుడ్తో పాటు దక్షిణ పరిశ్రమకు చెందిన సినీ ప్రముఖులకు ఆహ్వానం అందింది. దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో శ్రీరాముడిపై ఉన్న ప్రత్యేక విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకుని, వారిని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానాలు అందించింది. రజనీకాంత్, చిరంజీవి, ప్రభాస్, ధనుష్, మోహన్ లాల్ తదితర ప్రముఖులు ఆహ్వానాలు అందుకున్నవారిలో ఉన్నారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం రోజున 1.25లక్షల దీపాలను వెలిగించనున్నారు. రాంలాలా ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా అయోధ్య ధామ్లో పండుగ వాతావరణం నెలకొననున్నది. రామ భక్తులు తమదైన రీతిలో పండుగను జరువుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ ప్రపంచంలో, సచిన్ టెండూల్కర్తో సహా పలువురు క్రికెటర్లు ఇప్పటికే రామమందిరాన్ని ప్రారంభోత్సవానికి ఆహ్వానాన్ని అందుకున్నారు. వారిలో నీరజ్ చోప్రా, పీవీ సింధు, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సహా ఇతర ప్రముఖ క్రీడాకారులు ఉన్నారు. జాకీ ష్రాఫ్, రజనీకాంత్, రణబీర్ కపూర్ వంటి సినీ పరిశ్రమ ప్రముఖులకు కూడా ఆహ్వానాలు అందాయి.

### నటీనటులు

అమితాబ్ బచ్చన్, మాధురీ దీక్షిత్, అనుపమ్ ఖేర్, అక్షయ్ కుమార్, రజనీకాంత్, సంజయ్లీలా భన్సాలీ, అలియా భట్, రణబీర్ కపూర్, సన్నీ డియోల్, అజయ్ దేవ్ గణ్, చిరంజీవి, మోహన్లాల్, ధనుష్, రిషభ్ శెట్టి, ప్రభాస్, టైగర్ ష్రాఫ్, ఆయుష్మాన్ ఖురానా, అరుణ్ గోవిల్, దీపికా చిఖలియా

### వ్యాపారవేత్తలు

ముఖేశ్ అంబానీ, అనిల్ అంబానీ, గౌతమ్ అదానీ, రతన్ టాటా

### క్రీడాకారులు

సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లీ

### రాజకీయ నాయకులు

మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, అధిర్ రంజన్ చౌదరి, డాక్టర్ మన్మోహన్ సింగ్, హెచ్డీ దేవెగౌడ, లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి.










సినీ నటులతో పాటు ప్రముఖ దర్శకులు రాజ్ కుమార్ హిరానీ, సంజయ్ లీలా బన్సాలీ, రోహిత్ శెట్టి, నిర్మాత మహావీర్ జైన్లు ఆహ్వానం అందుకున్నారు. ఈ వేడుకకు అన్ని వర్గాలకు చెందిన 4,000 మంది సాధువులను కూడా ట్రస్ట్ ఆహ్వానించింది. మందిర ప్రారంభానికి వారం ముందే అంటే జనవరి 16 నుండి వైదిక ఆచారాలు ప్రారంభమవుతాయి. వారణాసికి చెందిన వేద పూజారి లక్ష్మీకాంత్ దీక్షిత్ జనవరి 22 న రాముని విగ్రహానికి పట్టాభిషేకం చేసి ప్రధాన ఆచారాలను నిర్వహిస్తారు.





# ఊరు పేరు భైరవకోన
## థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ అందిస్తుంది



హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరు పేరు భైరవకోన. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మొదటి రెండు పాటలు– నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా చార్ట్బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా నిర్వహించిన ఈవెంట్ లో ట్రైలర్ ని లాంచ్ చేసింది. సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ మధ్య వండర్ ఫుల్ లవ్ కెమిస్ట్రీ తో ప్రారంభమైన ట్రైలర్ తర్వాత భైరవకోన అనే ఫాంటసీ ప్రపంచంలోకి ప్రేక్షకులని తీసుకెళ్ళింది. 'గరుడ పురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవకోన' అనే వాయిస్ ఇంట్రోతో భైరవకోన ఫాంటసీ ప్రపంచాన్ని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు." భగవంతుడి ఆధీనంలో కూడా లేనిది కర్మ సిద్ధాంతం.. లిఖించబడిందే జరుగుతుంది. రక్తపాతం జరగనీ". చేతికి అంటిన రక్తాన్ని కడిగినంత సులువు కాదు.. చేసిన పాపాన్ని కడగడంఅనే డైలాగ్స్ కథపై చాలా క్యూరియాసిటీని పెంచాయి. సందీప్ కిషన్ ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ కనపరిచారు. యాక్షన్ సీక్వెన్స్ లో ఇంటెన్స్ గా కనిపించారు. వర్షా బొల్లమ్మ పాత్ర ఆకట్టుకుంది. ఆమె ఒక యాక్షన్ సీక్వెన్ లో కనిపించడం చాలా ఆసక్తికరంగా వుంది. దర్శకుడు విఐ ఆనంద్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే ఫాంటసీ అడ్వెంచర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని ట్రైలర్ భరోసా ఇస్తోంది. శేఖర్ చంద్ర అందించిన నేపథ్య సంగీతం విజువల్స్ ని మరింతగా ఎలివేట్ చేశాయి. రాజ్ తోట కెమరాపనితనం బ్రిలియంట్ గా వుంది. విజువల్స్ చాలా గ్రాండ్ గా వున్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. వీఎఫ్ఎక్స్ టాప్ క్లాస్ లో ఆకట్టుకున్నాయి. మొత్తానికి ఫాంటసీ విజువల్ వండర్ ని ప్రజెంట్ చేసిన ట్రైలర్ చిత్రంపై అంచనాలని మరింతగా పెంచింది.

# ధనుష్, నాగార్జున, రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభం



పవర్హౌస్ ఆఫ్ టాలెంట్స్ నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని క్రేజీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ డిఎన్ఎస్ కోసం చేతులు కలిపారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నర్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావులు నిర్మిస్తు నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిసు్తన్నారు. డిఎన్ఎస్ చిత్రం పూజా కార్యక్రమాలతో గ్రాండ్గా లాంచ్ అయ్యింది. పూజా కార్యక్రమానికి సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్రావు, భరత్ నారంగ్, జాన్వీ నారంగ్ తదితరులు హాజరయ్యారు. ధనుష్తో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించడంతో రెగ్యులర్ షూటింగ్ నిన్న ప్రారంభమైంది. ధనుష్, నాగార్జునలు సంక్రాంతికి వచ్చిన తమ చిత్రాలు కెప్టెన్ మిల్లర్ (తమిళం) నా సామి రేంజ్తో బ్లాక్బస్టర్లను అందించడంతో ఈ ఎపిక్ మల్టీ–స్టారర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఎక్సయిట్ మెంట్ రెట్టింపు అయ్యింది. ఇద్దరు స్టార్స్ని బిగ్ స్క్రీన్స్ పై కలసి చూడటాని అభిమానులు ఆసక్తి ఎదురు చూస్తున్నారు. ఈ సిని మాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది. రెండు బ్యాక్–టు–బ్యాక్ బ్లాక్బస్టర్స్ ఫిదా, లవ్ స్టోరీని రూపొందించిన తర్వాత శేఖర్ కమ్ముల బిగ్ కాన్వాయి స్పై యూనిక్ కథతో ఈ మల్టీస్టారర్ని రూపొందిస్తున్నారు. టెక్నికల్ పరంగానూ సినిమా సాలిడ్గా ఉండబోతోంది. టెక్నికల్ టీం విషయానికి వస్తే, నికేత్ బొమ్మి డీవోపీగా పని చేస్తుండగా, రామకృష్ణ సబ్బని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైన్ నిర్వహిస్తున్నారు.

# ఎన్టీఆర్ మనదేశం 75 సంవత్సరాల వేడుకలు

ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల విజయోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో జరిగాయి. ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో ' మనదేశం' చిత్ర నిర్మాత శ్రీమతి కృష్ణవేణి, ఆ చిత్ర దర్శకుడు ఎల్.వి. ప్రసాద్ కుమారుడు రమేష్ ప్రసాద్,



పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాథ్ను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ ఇవాళ 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల వేడుకలు, ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం రోజున జరుపుకుంటున్నాం. ఎందరో నాయకులు వస్తారు వెళ్తారు, కానీ ప్రజలకు సేవ చేసిన వారే చిరకాలం గుర్తుంటారు. అలాంటి గొప్ప నాయకుడు ఎన్టీఆర్. 40 ఏళ్ల తర్వాత దేశానికి ఎలాంటి అవసరాలు ఉంటాయో ఊహించి ముందే చెప్పిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు ఆయన. నటుడిగా ఎన్టీఆర్ గొప్పదనం గురించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అన్నారు.



తనీషా ముఖర్జీ

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044